కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ శనివారం 24 మే 2025
సంపుటి: 15, సంచిక: 47, పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam



రోడ్డు ప్రమాదంలో ఆరుగురి దుర్మరణం

2



నీతి ఆయోగ్ సమావేశంలో పాల్గొనేందుకు

## ఢిల్లీకి రేవంత్ రెడ్డి

పలువురు కేంద్ర మంత్రులు

కాంగ్రెస్ అగ్ర నేతలతో కలిసి అవకాశం

2

## కేసీఆర్ అండగా ఉంటే...

# అద్భుతాలు సృష్టించగలం

### చెరువు మీద అలిగి ఫామ్ హౌస్‌లో పడుకుంటే కంపు వస్తుందని వ్యాఖ్యలు

- అసెంబ్లీకి వచ్చి అనుభవాలను పంచుకోవాలని వినతి
- ప్రభుత్వ తప్పిదాలను సరిచేయాలని విజ్ఞప్తి
- సలహాలను స్వీకరించడాన్ని గౌరవంగా భావిస్తానని వెల్లడి
- రైతులను అప్పుల నుండి విముక్తి చేశాము
- పెట్టుబడి సాయం 12 వేలకు పెంచి అందిస్తున్నాం
- తాను ప్రజల కోసం పని చేస్తున్నానని వ్యాఖ్య
- పర్యాటక కేంద్రంగా సింగూరు ప్రాజెక్టు



నిర్వాసితులకు పట్టాలు అందజేసి మంచి భోజనం పెట్టే బాధ్యత జగ్గారెడ్డికి అప్పగించాను

నారాయణఖేడ్‌కు సంజీవ రెడ్డి, సురేష్ షెట్కార్‌లను రెండు కళ్లలాంటి వారు

సంగారెడ్డి మే 23 (నిఘా న్యూస్): ప్రతిపక్ష నేత కేసీఆర్ అసెంబ్లీ సమావేశాలకు హాజరుకావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోమారు విజ్ఞప్తి చేశారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, తన 40 ఏళ్ల రాజకీయ అనుభవాన్ని తమ ప్రభుత్వానికి అందించి, సలహాలు ఇవ్వాలని కేసీఆర్ ను కోరారు. "పదవి ఉంటేనే సభకు వస్తామంటే ఎలా? మేము పదేళ్లు ప్రతిపక్షంలో ఉన్నాం. ప్రతిపక్షంలో ఉంటే ప్రజల పక్షాన పోరాడాలి" అని ఆయన హితవు పలికారు. తాను ముఖ్యమంత్రి అయినా ఏనాడూ అహంకారంతో వ్యవహరించలేదని, మీరు అండగా నిలిస్తే అద్భుతాలు చేసి తెలంగాణను ప్రపంచంలోనే గొప్ప రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం రైతులను అప్పుల బాధ నుంచి విముక్తి చేసిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రైతు భరోసా పథకం

..మిగతా 2లో



కేసీఆర్ చుట్టూ...

# దయ్యాలు దాపురించాయి

కేసీఆర్‌కు లేఖ రాసింది నిజమే

కానీ లేక బయటకు ఎలా వచ్చింది అన్నదే చర్చనీయాంశం

అమెరికా నుండి వచ్చిన కవితకు స్వాగతం పలకని గులాబీ జెండా

శంషాబాద్ విమానాశ్రయంలో కవిత

హైదరాబాద్ మే 23(నిఘా న్యూస్): దేవుడు కేసీఆర్ చుట్టూ దెయ్యాలు, కోవర్టులు, కుట్ర అంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను రాసిన లేఖను కుట్రపూరితంగా బయటపెట్టారని, కేసీఆర్ కుమార్తెగా తన పరిస్థితే ఇలా ఉంటే పార్టీలో ఇతరుల పరిస్థితి ఏమిటో చర్చ జరగాలని అన్నారు. కేసీఆర్ నాయకత్వంలోనే తెలంగాణ బాగుపడుతుందని, కోవర్టులను తప్పించుకొని ముందుకెళ్లాలని సూచించారు. అమెరికా పర్యటన ముగించుకొని హైదరాబాద్ శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్న ఆమెకు జాగృతి కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. అనంతరం కవిత మీడియాతో మాట్లాడారు. గతంలో రాసినట్లే రెండు వారాల క్రితం లేఖ రాశానని అందులో ఎలాంటి వ్యక్తిగత ఎజెండా లేదని ఎమ్మెల్సీ కవిత తెలిపారు. అందరూ అనుకుంటున్న, చెప్తున్న విషయాలనే తాను లేఖలో రాసినట్లు వివరించారు. అంతర్గతంగా రాసిన లేఖ బయటకు రావడం కుట్రపూరితమేనని, నాయకుడికి రాసిన లేఖ

..మిగతా 2లో



హైదరాబాద్‌లో 250 కోట్లతో...

## సిరిధాన్యాల గ్లోబల్ విశిష్టతా కేంద్రం

కేసీఆర్-కవిత మధ్య లేఖ ఓ డ్రామా అందులో ఏమీ లేదు

బీఆర్ఎస్ మునిగిపోయే నావ దాని గురించి మాట్లాడుకోవడం దండగ

కేంద్రం మంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యలు

2



## కవిత లేఖ... కాంగ్రెస్ వదిలిన బాణం

కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు

2

## కేంద్రమంత్రులతో సీఎం చంద్రబాబు

# వరుస భేటీలు

జితేంద్ర సింగ్‌తో భేటీ, అంతరిక్ష ఆవిష్కరణపై చర్చ

రెండు స్పేస్ సిటీల అభివృద్ధికి ప్రతిపాదనలు సమర్పణ

సిఆర్ పాటిల్‌తో బనకచర్లపై ప్రత్యేకంగా చర్చ



న్యూఢిల్లీ, మే 23(నిఘా న్యూస్): హస్తిన పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర మంత్రులతో వరుసగా భేటీ అవుతున్నారు. కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ, భూ విజ్ఞాన శాఖల మంత్రి జితేంద్ర సింగ్‌తో సీఎం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అంతరిక్ష తయారీ, ఆవిష్కరణలకు కీలక కేంద్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వ మద్దతు కోరుతూ ఒక సమగ్ర ప్రతిపాదనను సీఎం సమర్పించారు. ఈ ప్రతిపాదనలో రాష్ట్ర మద్దతుతో రెండు స్పేస్ సిటీల అభివృద్ధికి సంబంధించిన వివరాలున్నాయి. వీటిలో ఒకటి ఇస్రో షార్ అంతరిక్ష కేంద్రం సమీపంలో, మరొకటి లేపాక్షి వద్ద ఉంటాయి. ఉపగ్రహాల ఉత్పత్తి, ప్రయోగ వాహనాల అభివృద్ధి, పరిశ్రమల సహకారానికి ఇవి సమగ్ర కేంద్రాలుగా ఉపయోగ పడనున్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి అంతరిక్ష సాంకేతికత సలహాదారుగా ఇస్రో మాజీ ఛైర్మన్ డా.ఎస్. సోమనాథ్ నియామకం గురించి కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి ప్రత్యేకంగా తెలియజేశారు. ఆయన మార్గదర్శకత్వంలో అంతర్జాతీయంగా పోటీపడే అంతరిక్ష ఎకోసిస్టంను నిర్మించడంలో రాష్ట్ర ప్రయత్నాలకు ఈ నియామకం దిశానిర్దేశర చేస్తుందని వివరించారు. వ్యూహాత్మక స్థానం, పారిశ్రామిక బలం, భవిష్యత్తుకు సిద్ధమైన

..మిగతా 2లో

## ఎస్సీ ఎస్టీల ఇళ్లపై... ఉచితంగా సోలార్ ఏర్పాటు

క్లీన్ ఎనర్జీకి సహకరించాలని కేంద్రమంత్రికి వినతి

కేంద్రమంత్రి జోషితో చర్చించిన చంద్రబాబు

ట్విట్టర్ ద్వారా వివరాలు వెల్లడించిన సీఎం

2



నేషనల్ హెరాల్డ్ కేసులో

# రేవంత్ పేరు

రేవంత్ బండారం బట్ట బయలైందన్న కెటిఆర్

హైదరాబాద్ మే 23(నిఘా న్యూస్): నేషనల్ హెరాల్డ్ కేసులో రేవంత్ రెడ్డి పేరును ఇడి ప్రస్తావించడంతో సీఎం అవినీతి బండారం మొత్తం బయటపడిందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఎక్స్ వేదికగా విమర్శించారు. యంగ్ ఇండియా సంస్థకు విరాళాలు ఇస్తే పదవులు ఇప్పిస్తానని రేవంత్ రెడ్డి ప్రలోభ పెట్టాడని ఇడి నమోదు చేసిన చార్జిషీట్‌తో సీఎం అవినీతి సామ్రాజ్యం బట్టబయల్కైందని అన్నారు. అధికారం కోసం ముఖ్యమంత్రి కాకముందే కాంగ్రెస్ పార్టీ పెద్దలకు వందల కోట్లు కట్టబెట్టిన వ్యవహారం కుండబద్దలు కొట్టినట్టయిందని పేర్కొన్నారు. వందల కోట్లతో మొదల్కైన రేవంత్ అవినీతి బాగోతం గత ఏడాదిన్నరలో సీఎం పదవిని అడ్డం పెట్టుకుని ఏకంగా వేల కోట్లకు చేరిందని ఆరోపించారు. దివ్యమైన తెలంగాణని దివాళా తీసి వేల కోట్లు కొల్లగొట్టడం వల్లే ఇడి కేసులో రేవంత్ రెడ్డి అడ్డంగా ఇరుక్కుపోయారని దుయ్యబట్టారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి,- పొంగులేటి తరహాలో చీకట్లో బీజేపీ పెద్దల కాళ్లు

..మిగతా 2లో

# భారత్‌పై ఆగని పాక్ పిచ్చికూతలు



సింధూ జలాలు ఆపితే భారత ప్రజల ఊపిరి ఆపేస్తాం

ఉగ్రవాదుల రాగం అందుకున్న పాక్ ఆర్మీ

న్యూఢిల్లీ మే 23 (నిఘా న్యూస్): భారత్‌పై పాకిస్థాన్ ఆర్మీ మరోసారి అక్కసు వెళ్లగక్కింది. ఉగ్రవాదులకు తాము ఏమాత్రం తీసిపోమని రుజువు చేసింది. పాక్‌కు సింధూ జలాలను ఆపితే భారత ప్రజల ఊపిరి ఆపేస్తామని పాక్ ఆర్మీ లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ షరీఫ్ చౌదరి సంచలన వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్ యూనివర్సిటీలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన ఈ పిచ్చికూతలు కూశారు. గతంలో లష్కరే తయిబా ఉగ్రవాది హాఫీజ్ సయీద్ సైతం ఇదే తరహా

..మిగతా 2లో

## తప్పు చేయకుంటే విచారణకు రావాలి



పునాదులు లేకుండా కట్టిన ఏకైక నిర్మాణం

తెల్ల ఏనుగులా మారిన కాళేశ్వరం ప్రాజెక్ట్

బిఆర్ఎస్ తీరుపై మండిపడ్డ మంత్రి ఉత్తమ్

2



## రోడ్డు ప్రమాదంలో ఆరుగురి దుర్మరణం

ఒంగోలు మే 23 (నిఘా న్యూస్): ప్రకాశం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కొమరోలు మండలం తాటిచెర్లమోటు వద్ద శుక్రవారం మధ్యాహ్నం కారును ఎదురుగా వస్తున్న లారీ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఆరుగురు అక్కడికక్కడే మరణించారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు వెంటనే స్పందించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రులను గిద్దలూరు ప్రభుతాసుపత్రికి తరలించారు. అయితే వారి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు. మరోవైపు మృతదేహాలను పోలీసులు స్వాధీనం చేసుకున్న అనంతరం పోస్టుమార్టం నిమిత్తం ఒంగోలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతులంతా స్టువర్ట్‌పురం వాసులను పోలీసులు తెలిపారు. కారులోని వారంతా మహానంది వద్దనున్న మహాబలిపురం వెళ్లి బాపట్ల తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుందని వెల్లడించారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు– పోలీసులు వివరించారు. ప్రమాద సమయానికి ముందు కారు, లారీలు రెండు అధిక వేగంతో ప్రయాణిస్తున్నాయని.. అందుకే ప్రమాద తీవ్రత బాగా పెరిగిందని పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న వారంతా మరణించారని చెప్పారు. కారు ముందు భాగం తీవ్రంగా దెబ్బతిందని పేర్కొన్నారు.

### హైదరాబాద్‌లో 250 కోట్లతో...

## సిరిధాన్యాల గ్లోబల్ విశిష్టతా కేంద్రం

హైదరాబాద్ మే 23 (నిఘా న్యూస్): బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత లేఖపై కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్ రెడ్డి స్పందించారు. శుక్రవారం ఆయన హైదరాబాద్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ – కవిత మధ్య లేఖ అనేది ఓ డ్రామా అని కొట్టిపారేశారు. అసలు అందులో ఏమీ లేదని సెటైర్ వేశారు. ఇలాంటి కుటుంబ పార్టీలతో రాష్ట్రానికే కాదు. దేశానికి కూడా ప్రమాదమని అన్నారు. బీఆర్‌ఎస్ అంటే.. డాడీ, డాటర్, సన్ పార్టీ అని ఎద్దేవా చేశారు. ఆ పార్టీని, ఆ నాయకులను తెలంగాణ సమాజం ఎప్పుడో తిరస్కరించిందని తెలిపారు. మునిగిపోయిన పార్టీ గురించి మాట్లాడుకోవడం కూడా దండగ అని అన్నారు. తెలంగాణకు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఎంతో చేసిందని తెలిపారు. మోడీ అధికారంలోకి వచ్చాక తెలంగాణలో అనేక సంస్థలు ఏర్పాటు చేశారని కిషన్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో భారీగా మౌలిక వసతుల కల్పన జరుగుతోందని తెలిపారు. చిరు ధాన్యాలపై పరిశోధనలను ముందుకు తీసుకెళ్తున్నట్లు చెప్పారు. హైదరాబాద్‌లో రూ.250 కోట్లతో సిరిధాన్యాల గ్లోబల్ విశిష్టతా కేంద్రం ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. మిల్లెట్స్ మ్యూజియం, ఫామ్స్ రాబోతున్నాయని అన్నారు. మిల్లెట్స్ పంట ప్రోత్సాహానికి ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వెల్లడించారు. అంతేకాదు.. హైదరాబాద్‌లో కవచ్ ప్రాజెక్ట్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను బలోపేతం చేస్తామని అన్నారు.

## నేషనల్ హెరాల్డ్ కేసులో రేవంత్ పేరు

మొదటి పేజీ తరువాయి...

పట్టుకుంటారా..? అని నిలదీశారు. ఇది కేవలం చార్జిషీటులో పేరు పెట్టడం వరకే పరిమితం అవుతుందా.. లేక రేవంత్ రెడ్డిని విచారణను పిలిచి మొత్తం అవినీతి కుంభకోణాలను కక్కిస్తుందా..? అని ప్రశ్నించారు. రాష్ట్ర కాంగ్రెస్‌లో రోజురోజుకూ పేట్రేగిపోతున్న అంతర్గత కుమ్ములాటలతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా కకావికల మైందని, పెరిగిపోతున్న తిరుగుబాట్లతో సీఎం కుర్చీ ఎప్పుడూ కూలిపోతుందో అనే భయం రేవంత్ రెడ్డిని అడుగడుగునా వెంటాడుతోందని అన్నారు. ఏం చేయాలో తెలియని దిక్కుతోచని పరిస్థితిని ఎదుర్కొంటున్న కాంగ్రెస్, ముఖ్యమంత్రి అ–టెన్షన్ డైవర్షన్ కోసం రోజురోజుకూ చేస్తున్న చిల్లర చేష్టలు, కొత్త కుట్రలకు తెరపడినట్టే అని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌కు పిల్లనిచ్చిన మామ సూదిని పద్మారెడ్డియే స్వయంగా కాళేశ్వరంలో అవినీతి జరగలేదనడంతో ముఖ్యమంత్రికి, కాంగ్రెస్ పార్టీ ఫ్యూజులు ఒక్కసారిగా ఎగిరిపోయయని వ్యాఖ్యానించారు. కమీషన్లు లేనిదే ప్రభుత్వంలో ఒక్కటంటే ఒక్క ఫైలు కదలడం లేదని స్వయంగా కేబినెట్ మంత్రి కొండా సురేఖ కుండబద్దలు కొట్టడంతో కాంగ్రెస్ నిర్వాకాలన్నీ వరుసగా వెలుగుచూస్తున్నాయని చెప్పారు. 30 శాతం పర్సెంటేజీలు ఇవ్వనిదే సొంత ప్రభుత్వంలో పనులు కావడం లేదని సాక్షాత్తూ కాంగ్రెస్ ఎంఎల్ఏ అనిరుధ్ రెడ్డి ఆ పార్టీ బట్టలిప్పడంతో కాంగ్రెస్ నిజస్వరూపం బయటపడిందని వ్యాఖ్యానించారు. నాలుగు కోట్ల ప్రజల ముందు ముఖ్యమంత్రి అవినీతి బాగోతం బట్టబయలు కావడంతో కుడితిలో పడిన ఎలుకలా కాంగ్రెస్ పార్టీ కొట్టుకుంటోందని విమర్శించారు. పచ్చని రాష్ట్రంలో చిచ్చుపెట్టడమే కాకుండా వేల కోట్ల ప్రజాధనాన్ని లూటీ–చేస్తూ, పేదల జీవితాలతో చెలగాటమాడుతున్న ముఖ్యమంత్రి పాపం పండిందని వ్యాఖ్యానించారు. చివరికి ధర్మం గెలుస్తుంది. జై తెలంగాణ జై కేసీఆర్ అంటూ కెటిఆర్ ట్వీట్ చేశారు.

## కవిత లేఖ... కాంగ్రెస్ వదిలిన బాణం

### కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు

హైదరాబాద్ మే 23నిఘా న్యూస్): బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆ పార్టీ అధినేత కేసీఆర్ కు నాన్నకు ప్రేమతో అంటూ రాసిన లేఖ రాజకీయ వర్గాల్లో సంచలనం రేపుతోంది. ఆ పార్టీ పాజిటివ్స్, నెగెటివ్స్ అంటూ పేర్కొంటూ లేఖ రాసినట్టు తెలుస్తుండగా ఈ ఘటనపై కాంగ్రెస్, బీజేపీ నేతలు తీవ్రంగా స్పందిస్తున్నారు. తాజాగా కవిత లేఖపై కేంద్రమంత్రి బండి సంజయ్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. నాన్నకు లేఖ వ్యవహారంలో కవితను కాంగ్రెస్ వదిలిన బాణంగా అభివర్ణించారు. ఇది కేవలం రాజకీయ డ్రామా మాత్రమేనని, తెలంగాణ ప్రజలు దీనిని పట్టించుకోవడం లేదని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ , బీఆర్‌ఎస్ రెండూ విఫలమయ్యాయని.. ఈ పార్టీలు కుటుంబ పాలనకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. రెండు పార్టీల నాయకులు తమ వ్యక్తిగత, కుటుంబ సంక్షోభాలను ప్రజలపై రుద్దుతున్నారని మండిపడ్డారు. పాలనలో జరిగిన అవినీతి, మద్యం మాఫియా, భూకబ్జాలు, ఉద్యోగ నియామకాల్లో అక్రమాలను ప్రజలు ఎప్పటికీ క్షమించబోరని అన్నారు. అదే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల హామీలను నెరవేర్చడంలో విఫలమైందని, ప్రజలను మోసం చేస్తోందని ఆరోపించారు. బీజేపీ మాత్రమే కుటుంబ పాలనకు వ్యతిరేకంగా నిలబడి, నిజమైన మార్పును తీసుకువచ్చే పార్టీ అని బండి సంజయ్ పేర్కొన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే, రాష్ట్రంలో అభివృద్ధి, పారదర్శక పాలన, అవినీతి రహిత పరిపాలన అందిస్తుందని హామీ ఇచ్చారు.

# ఎస్సీ, ఎస్టీల ఇళ్లపై ఉచితంగా సోలార్ ఏర్పాటు

### క్లీన్ ఎనర్జీకి సహకరించాలని కేంద్రమంత్రికి వినతి

### కేంద్రమంత్రి జోషితో చర్చించిన చంద్రబాబు

### ట్విట్టర్ ద్వారా వివరాలు వెల్లడించిన సీఎం



న్యూఢిల్లీ మే 23(నిఘా న్యూస్): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా ఉన్నారు. కేంద్రమంత్రులతో సీఎం వరుసగా భేటీలు అవుతున్నారు. శుక్రవారం ఉదయం న్యూ రెన్యువబుల్ ఎనర్జీ మంత్రి ప్రహ్లాద్ జోషితో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఈ సమావేశంపై సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం స్పందించారు. న్యూ రెన్యువబుల్ ఎనర్జీ మంత్రి ప్రహ్లాద్ జోషితో సమావేశం సంతృప్తిని ఇచ్చిందన్నారు. పీఎం సూర్యఘర్ ముక్తి బిజిలి యోజన రూఫ్ టాప్ సోలార్ కెపాసిటీ అలోకేషన్ పథకం కింద ఆంధ్రప్రదేశ్‌కు అనుమతి ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. 20 లక్షల ఎస్సీ, ఎస్టీల ఇళ్లపై ఉచితంగా సోలార్ ఏర్పాటు లక్ష్యాన్ని సాధించేందుకు సహకరించాలని కోరామన్నారు. ప్రతి నియోజకవర్గంలో బీసీలకు పదివేల రూపాయల వరకూ సబ్సీడీతో సోలార్ రూఫ్ టాప్‌లో సోలార్ ప్యానల్ ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు– వెల్లడించామని చెప్పారు. కేంద్ర సహకారంతో విద్యుత్తు ధరలు తగ్గించడంతో పాటు– క్లీన్ ఎనర్జీకి తమ వంతు సహకారం అందిస్తామని వెల్లడించినట్లు– చంద్రబాబు ట్వీట్ చేశారు. కాగా.. ఉదయం కేంద్రమంత్రి ప్రహాద్ జోషిని సీఎం చంద్రబాబు కలిశారు. ఈ సందర్భంగా పీఎం సూర్య ఘర్ యోజన కింద 20 లక్షల ఎస్సీ, ఎస్టీ గృహాలకు రూఫ్‌టాప్ సోలార్ కేటాయింపులు ఇవ్వాలని సీఎం కోరారు. హరిత ఇంధనాన్ని ప్రజలకు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన కింద రూఫ్‌టాప్ సోలార్ సామర్థ్య కేటాయింపుల కోసం ఓ ప్రతిపాదనను సమర్పించారు. 2025 జనవరిలో ఏపీడిస్కంలు సమర్పించిన ప్రతిపాదనకు త్వరితగతిన ఆమోదం తెలపాలని కేంద్రాన్ని కోరారు. ఈ ప్రతిపాదన కింద 20 లక్షల ఎస్సీ, ఎస్టీ గృహాలకు ఉచిత రూఫ్‌టాప్ సోలార్ సిస్టమ్‌లు లభిస్తాయని. అలాగే బీసీ గృహాలకు కిలోవాట్‌కు రూ.10 వేల చొప్పున 2 కిలోవాట్ల వరకు అమర్చుకునేలా సబ్సీడీ అందుబాటులో ఉంటుందని తెలిపారు. రాష్ట్ర క్లీన్ ఎనర్జీ పాలసీ 2024–29 లో భాగంగా అదనంగా 72.6 గిగావాట్ల పునరుత్పాదక ఇంధనాన్ని, ఇందులో 40 గిగావాట్ల సౌరశక్తిని లక్ష్యంగా పెట్టుకుందని.. ఇది సామాన్యులకు కూడా సౌరశక్తిని అందుబాటులోకి తీసుకు వస్తుందన్నారు. ప్రతిపాదిత యుటిలిటీ– నేతృత్వంలోని రూఫ్‌టాప్ మోడల్ ఏపీ విద్యుత్ కొనుగోలు వ్యయాలను తగ్గించడంతో పాటు–, బలహీన వర్గాలకు సాధికారత కల్పిస్తుందని, ఉద్యోగ కల్పనను ప్రోత్సహిస్తుందన్నారు. కేంద్రం సహకరిస్తే ఆంధ్రప్రదేశ్ పునరుత్పాదక ఇంధన వినియోగంలో దేశానికి మున్ముందు మార్గనిర్దేశర చేయగలదని, ఒక బెంచ్‌మార్క్‌ను నెలకొల్పుతుందని సీఎం చంద్రబాబు నాయుడు ధీమా వ్యక్తం చేశారు. అనంతరం కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రక్షణ, ఏరోస్పేస్ రంగాలలో ఆంధ్రప్రదేశ్ దూరదృష్టిని కేంద్ర రక్షణ మంత్రికి సీఎం వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లోని కీలక ప్రాంతాల్లో పారిశ్రామిక వృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలు, పరిశోధన సహకారం, వ్యూహాత్మక సంస్థాపనలతో కూడిన సమగ్ర ప్రణాళికను వివరించారు. ఈ ప్రతిపాదనలలో ఇంటిగ్రేటెడ్ డిఫెన్స్ యూనిట్ల అభివృద్ధి, కీలక తయారీ యూనిట్ల పునరుద్ధరణ, స్వదేశీ విమానయాన కార్యక్రమాలకు మద్దతు, టెస్టింగ్, శిక్షణా కేంద్రాల ఏర్పాటు, ప్రత్యేకంగా స్థానికంగా లభించే సామర్థ్యాలను ప్రోత్సహించడానికి తగ్గ రక్షణ కేంద్రాల సృష్టి ఉన్నాయన్నారు. పటిష్టమైన మౌలిక సదుపాయాలు, నైపుణ్యం కలిగిన శ్రామికశక్తి, క్రియాశీలక విధాన వాతావరణంతో ఆత్మనిర్భర్ భారత్‌ను రక్షణ ఉత్పత్తి, ఆవిష్కరణల ద్వారా ముందుకు తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించడానికి ఆంధ్రప్రదేశ్ సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

## భారత్‌పై ఆగని పాక్ పిచ్చికూతలు

మొదటి పేజీ తరువాయి...

వ్యాఖ్యలు చేశాడు.

### ఆగని పాక్ పిచ్చికూతలు

పహల్గాం ఉగ్రదాడి తర్వాత సింధూ నదీ జలాల ఒప్పందాన్ని భారత ప్రభుత్వం రద్దు చేసింది. ఈ క్రమంలో లష్కరే తయిబా చీఫ్ హాఫీజ్ సయీద్ రెచ్చిపోయాడు. 'మీరు పాకిస్థాన్ నీళ్లు ఆపేస్తే మేము మీ శ్వాసను ఆపేస్తాం. నదుల్లో రక్తం ప్రవహిస్తుంది' అని వ్యాఖ్యానించాడు. ఈ వీడియో అప్పట్లో సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఇప్పుడు పాకిస్థాన్ సైనిక ఉన్నత అధికారి అహ్మద్ షరీఫ్ చౌదరి సైతం ఉగ్రవాది తరహా వ్యాఖ్యలు చేశాడు. సింధూ నదీ జలాల ఒప్పందం గురించి హాఫీజ్ సయీద్ తరహాలోనే హెచ్చరించాడు. దీంతో పాక్ సైన్యంలో ముఖ్య అధికారి ఇలాంటి వ్యాఖ్యలు చేయడంపై సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. ఇద్దరి వ్యాఖ్యలు దాదాపు ఒకేలా ఉన్నాయని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు.

### విమర్శించిన అఫ్గాన్ నాయకురాలు

మరోవైపు, పాకిస్థాన్ అధికారి చేసిన వ్యాఖ్యలపై అఫ్గానిస్థాన్ రాజకీయ నాయకురాలు, మాజీ ఎంపీ మరియం సోలైమాంఖిల్ స్పందించారు. లష్కరే తయిబా చీఫ్ హాఫీజ్ సయీద్ చేసిన వ్యాఖ్యలను అహ్మద్ షరీఫ్ చౌదరి కాపీ చేసినట్లు అనిపిస్తుందని ఎద్దేవా చేశారు. పాక్ ఆర్మీ గుర్తింపు పొందిన ఉగ్రవాదులతో స్క్రిప్ట్‌ను షేర్ చేసుకుంటుందని భావిస్తున్నానని విమర్శించారు.



### సింధూ నదీ జలాల ఒప్పందం రద్దు

పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ క్రమంలో దాయాది దేశం పాక్‌ను దెబ్బకొట్టేందుకు భారత్ సింధూ నదీ జలాల ఒప్పందాన్ని రద్దు చేసింది. అప్పటి నుంచి భారత్‌పై పాక్ అక్కసు వెళ్లగక్కుతోంది. సింధూ జలాలను పాక్‌కు రాకుండా ఆపేస్తే ఇండియా ప్రజల శ్వాసను ఆపేస్తామని లష్కరే తోయిబా చీఫ్ హాఫీజ్ సయీద్ గతంలో వ్యాఖ్యానించాడు. తాజాగా పాక్ ఆర్మీ ఉన్నతాధికారి సైతం అదే తరహా రాగం అందుకున్నాడు.

## కేసీఆర్ చుట్టూ... దయ్యాలు దాపురించాయి

మొదటి పేజీ తరువాయి...

బహిర్గతమైందంటే దానికి వెనక ఎవరున్నారో ఆలోచించుకోవాల్సి ఉందని ఘాటుగా వ్యాఖ్యానించారు. తన పరిస్థితే ఇలా ఉంటే ఇతరుల పరిస్థితి ఎలా ఉంటుందోనని ఆందోళన వ్యక్తం చేశారు. ఇదే సమయంలో పార్టీ అధినేత, తన తండ్రి కేసీఆర్‌ను కవిత దేవుడిగా అభివర్ణించారు. ఆయన చుట్టూ కొన్ని దెయ్యాలు ఉన్నాయని ఆమె పెను సంచలనం సృష్టించారు. కోవర్టులను పక్కకు పెట్టి ముందుకెళ్తే పార్టీ బాగుపడుతుందని ఆమె చెప్పారు. కేసీఆర్ తమ నాయకుడని, ఆయన నాయకత్వంలోనే తెలంగాణ బాగుపడుతుందని అన్నారు. లేఖ బయటకు రాగానే కాంగ్రెస్, బీజేపీలు కోతికి కొబ్బరి చిప్ప దొరికినట్లు సంబరపడుతున్నాయని కానీ అంత సీన్ లేదని చెప్పుకొచ్చారు. ఆరెండు పార్టీలు తెలంగాణకు చేసిందేమీ లేదని విమర్శలు చేశారు. కవిత వ్యాఖ్యలతో గులాబీ పార్టీలో కలవరం : ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు గులాబీ పార్టీలో కలకలం రేపుతున్నాయి. ఏకంగా పార్టీ అధినేత కేసీఆర్ కుమార్తె స్వయంగా తనపైనే కుట్ర చేశారని మాట్లాడటం మామూలు విషయం కాదని, పార్టీలో ఏదో జరుగుతోందంటూ ఇన్నాళ్లుగా వచ్చిన ఊహాగానాలు ఇప్పుడు బలపడటం కాదు, త్వరలో కచ్చితంగా ఏదో జరుగుతుందన్న సంకేతాలు కచ్చితంగా కనిపిస్తున్నాయని గుసగుసలు వినిపిస్తున్నాయి. దెయ్యాలు, కుట్ర అంటూ కవిత ఎవరిని ఉద్దేశించి వ్యాఖ్యలు చేశారన్న అంశంపై ఇప్పుడు పార్టీలో చర్చనీయాంశమైంది. కేసీఆర్ కుమార్తెపై కుట్ర ఎవరు చేస్తారు, ఎవరికి ఆ అవసరం ఉంటుంది? పరిస్థితులు అంత దూరం ఎందుకు వచ్చాయి? ఇలా ఎన్నో ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. రెండు, మూడు రోజుల్లోనే కవిత మరోమారు మీడియా ముందుకు వచ్చి మరిన్ని అంశాలను బయటపెట్టే అవకాశాలు ఉన్నాయని అనుచరులు అంటున్నారు.

## కేసీఆర్ అండగా ఉంటే...

# అద్భుతాలు సృష్టించగలం

మొదటి పేజీ తరువాయి...

కింద పెట్టుబడి సాయాన్ని రూ.12 వేలకు పెంచి అందిస్తున్నామని, భూమిలేని కౌలు రైతులకు కూడా సహాయం చేస్తున్నామని తెలిపారు. "గతంలో వరి వేసుకుంటే ఉరేనని ఆనాటి ముఖ్యమంత్రి అన్నారు. కానీ, నేడు మేం వరి పంటకు బోనస్ ఇస్తున్నాం" అని గుర్తుచేశారు. 18 నెలల్లో మహాలక్ష్మి పథకం కోసం రూ.5,500 కోట్లు కేటాయించామని, కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పునరుద్ఘాటించారు. ఇటీవల జరిగిన మిస్ వరల్డ్ పోటీలకు వచ్చిన ప్రతినిధులు కూడా మన రాష్ట్ర మహిళలు తయారుచేసిన వస్తువులను చూసి అభినందించారని పేర్కొన్నారు. మహిళలే బస్సులు కొనుగోలు చేసి ఆర్టీసీకి కిరాయికి ఇచ్చేలా ఆర్థిక స్వావలంబన చర్యలు తీసుకుంటున్నామని, ఇందిరమ్మ ఆదర్శంగా, సోనియమ్మ స్ఫూర్తితో మహిళలను ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేస్తామని భరోసా ఇచ్చారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన యువతకు గత పదేళ్ల పాలనలో ఉద్యోగాలు లభించలేదని సీఎం రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. "తెలంగాణ ఉద్యమంలో నేను ముందున్నానని చెప్పుకున్న వ్యక్తి ఇంట్లో మాత్రం అందరికీ ఉద్యోగాలు వచ్చాయి" అని పరోక్షంగా మాజీ సీఎం కేసీఆర్‌పై విమర్శలు గుప్పించారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని, ప్రజలందరూ అండగా ఉంటే ఈ ప్రాంతాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రానికి రావాల్సిన నిధుల కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఎన్నిసార్లయినా కలుస్తానని స్పష్టం చేశారు. చెరువు మీద అలిగితే మనకే వాసన వస్తుంది. ఒకాయన అలాగే అలిగి ఫామ్ హౌస్‌లో పడుకున్నారు. అంటూ ఘాటుగా విమర్శించారు. తాను ప్రజల కోసం నిరంతరం కష్టపడతానని తెలిపారు. జహీరాబాద్ ప్రాంత అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. భూములు కోల్పోతున్న నిర్వాసితులకు న్యాయం చేస్తామని, వారికి ఇళ్ల పట్టాలు అందించే బాధ్యతను స్థానిక నేత జగ్గారెడ్డికి అప్పగిస్తున్నట్లు ప్రకటించారు. "బాధితులకు మంచి భోజనం పెట్టించి జగ్గారెడ్డి పట్టాలు అందిస్తారు" అని తెలిపారు. జహీరాబాద్ అభివృద్ధి కోసం ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించి నిధులు మంజూరు చేస్తామన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడే రాజకీయాలు చేయాలని, ఆ తర్వాత అభివృద్ధి మాత్రమే తమ అజెండా అని స్పష్టం చేశారు. సంజీవ రెడ్డి, సురేష్ షెట్కార్‌లను నారాయణఖేడ్‌కు రెండు కళ్లలాంటి వారని కొనియాడారు. పటాన్‌చెరును మినీ ఇండియాగా అభివర్ణించిన ఆయన, బీహెచ్‌ఈఎల్, బీడీఎల్, నిమ్జ్, ఇక్రిశాట్ వంటి సంస్థలన్నీ కాంగ్రెస్ హయాంలోనే ఈ ప్రాంతానికి వచ్చాయని గుర్తుచేశారు. సింగూరు ప్రాజెక్టు నుంచి మంజీరా జలాలు హైదరాబాద్ నగర దాహార్తిని తీరుస్తున్నాయని, సింగూరు ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని వెల్లడించారు.



## తప్పు చేయకుంటే విచారణకు రావాలి

### పునాదులు లేకుండా కట్టిన ఏకైక నిర్మాణం

### తెల్ల ఏనుగులా మారిన కాళేశ్వరం ప్రాజెక్ట్

### బీఆర్‌ఎస్ తీరుపై మండిపడ్డ మంత్రి ఉత్తమ్

హైదరాబాద్ మే 23(నిఘా న్యూస్): కాళేశ్వరంలో అక్రమాలు తేల్చేందుకే దేశంలోనే పేరు మోసిన సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఘోష్ ఆధ్వర్యంలో కమిషన్ వేశామని తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. తప్పు చేయకుంటే నోటీసులు ఇచ్చినప్పుడు హాజరు కాకుండా అనవసర వాదనలు ఎందుకని అన్నారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి సీతక్కతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఏ తప్పు చేయకుంటే నోటీసు ఇవ్వగానే అంత ఉలుకు ఎందుకని ప్రశ్నించారు. నోటీసు ఇవ్వగానే కమిషన్‌ను తప్పుబడుతూ మాట్లాడటం విచారకరమన్న ఉత్తమ్. ఇందిరగాంధీ లాంటి వాళ్లే కమిషన్ ముందు విచారణకు హాజరయ్యారని గుర్తు చేశారు. నోటీసులు ఇచ్చాక జ్యుడీషియల్ కమిషన్‌నే కించపరిచేలా మాట్లాడుతున్నారని విమర్శించారు. చట్టపరమైన చర్యలు తీసుకునేందుకే జ్యుడీషియల్ కమిషన్ వేశామన్నారు. బాంబులు వేశారని చెబుతున్నారు. అప్పుడు మీరే ప్రభుత్వంలో ఉన్నారు. మేడిగడ్డపై బాంబులు వేస్తే అప్పుడు ఎఫ్ఐఆర్‌లో ఎందుకు పేర్కొనలేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును తెల్ల ఏనుగుతో పోల్చుతూ కాగ్ నివేదికలో పేర్కొంది. భారాస నేతలు జేబులు నింపుకొనేందుకు మేడిగడ్డ ప్రాజెక్టు ప్రాంతం మార్చారు. డీపీఆర్‌లో పేర్కొన్న ప్రదేశం కాకుండా మరోచోట ప్రాజెక్టు కట్టారు. నాలుగు రెట్లు,వ్యయం పెరిగిన ప్రాజెక్టుతో అదనపు ఆయకట్టు నామమాత్రంగా పెరిగింది. కేవలం కమీషన్ల కోసమే ప్రాజెక్టు ప్రాంతం మార్చారు. కాళేశ్వరం తెల్ల ఏనుగుగా మారబోతోందని కేంద్ర సంస్థలు చెప్పాయి. భారాస ఎంపీల మద్దతుతోనే ఎన్డీఎస్ఏ చట్టం వచ్చింది. కాళేశ్వరం డీపీఆర్, రీడిజైన్, నిర్మాణంలో లోపాలు ఉన్నాయని ఎన్డీఎస్ఏ చెప్పింది. ప్రాజెక్టును పునఃవినియోగంలోకి తేవడంపై మేం అధ్యయనం చేస్తున్నాం. ప్రాజెక్టు పునాదుల్లోనే ఎన్నో లోపాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. కూలిపోయిన ప్రాజెక్టును అద్భుతమని నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారు. జ్యుడీషియల్ కమిషన్ ముందు హాజరై వాళ్ల వాదన ఏంటో వినిపించాలని ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు.

### నీతి ఆయోగ్ సమావేశంలో పాల్గొనేందుకు

## ఢిల్లీకి రేవంత్ రెడ్డి

న్యూఢిల్లీ మే 23 (నిఘా న్యూస్): ఢిల్లీలో జరిగే నీతిఅయోగ్ సమావేశానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరుకానున్నారు. 2018 తర్వాత రాష్ట్ర సీఎం ఈ భేటీకి హాజరుకానుండగా 2047 నాటికి తెలంగాణ సాధించాలనుకున్న లక్ష్యాలు అందుకు అనుసరించే పాలసీలు, సుపరిపాలన విధానాలపై ప్రత్యేక నివేదిక సమర్పించనున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలు ఫలితాలనిస్తున్నాయని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. సీఎం చొరవ వల్లే రాష్ట్రానికి ఐపీఎస్‌ల సంఖ్య పెంచడం సహా ఎలక్ట్రిక్ బస్సులను కేంద్రం మంజూరు చేసిందని ప్రభుత్వం వెల్లడించింది. ఢిల్లీలో శనివారం జరిగే నీతిఅయోగ్ భేటీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొననున్నారు. ప్రగతి మైదాన్‌లోని భారత్ మండపంలో 'వికసిత్ రాజ్య ఫర్ వికసిత్ భారత్' అజెండాతో ఏర్పాటు చేసిన నీతి అయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో తెలంగాణ రైజింగ్–2047 విజన్‌ను ముఖ్యమంత్రి ఆవిష్కరించనున్నారు. 2047 నాటికి తెలంగాణ సాధించాలనుకున్న లక్ష్యాలు అందుకు అనుసరించే పాలసీలు, సుపరిపాలన విధానాలు రాష్ట్రాల అభివృద్ధికి కేంద్రం అందించాల్సిన సహకారాలపై ముఖ్యమంత్రి ప్రత్యేక నివేదిక సమర్పిస్తారు. తెలంగాణను వన్ ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా మార్చే లక్ష్యంతో పెట్టుబడుల సాధన, మౌలిక వసతుల అభివృద్ధికి చేపట్టే చర్యలు వివరిస్తారు. ఐటీ, ఫార్మా, పట్టణీకరణలో భవిష్యత్ కార్యాచరణ, ట్రిపుల్ ఆర్, రేడియల్ రోడ్లు, డ్రైపోర్ట్, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, ఐటీఐలను ఏటీఆర్‌లుగా మార్చడం, యువతకు నైపుణ్య శిక్షణకి తీసుకుంటున్న చర్యలను ముఖ్యమంత్రి సమావేశంలో వివరిస్తారు. రాష్ట్రంలో అమలు చేసిన రుణమాఫీ, వరికి బోనస్, సన్న బియ్యం ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే సిలిండర్ కార్యక్రమాలపై వివరిస్తారు.

## కేంద్రమంత్రులతో సీఎం చంద్రబాబు వరుస భేటీలు

మొదటి పేజీ తరువాయి...



మౌలిక సదుపాయాలతో, భారతదేశ అంతరిక్ష రంగాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ఆంధ్రప్రదేశ్ పూర్తిగా కట్టుబడి ఉందన్నారు.కేంద్రం ఈ విప్లవాత్మక మార్పులను గుర్తించి, తగిన విధంగా భాగస్వామ్యం కల్పిస్తుందనే ఆశాభావాన్ని ముఖ్యమంత్రి వ్యక్తం చేశారు. అంతకుముందు కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌ను సీఎం కలిశారు. ఈ సమావేశంలో పోలవరం – బనకచెర్ల అనుసంధాన ప్రాజెక్టు ప్రతిపాదనను సమర్పించారు. గోదావరి వరద నీటిని ఏపీలోని కరువు పీడిత ప్రాంతాలకు మళ్లించడమే ఈ ప్రతిపాదిత ప్రాజెక్టు లక్ష్యం. జల్ జీవన్, బ్లూ రివల్యూషన్, మేక్ ఇన్ ఇండియా వంటి జాతీయ మిషన్ల అభివృద్ధికి ఈ ప్రాజెక్టు దోహదం చేస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర విభజన తర్వాత దిగువ రాష్ట్రంగా మిగులు జలాలపై ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న హక్కును కూడా ఈ సందర్భంగా సీఎం వెల్లడించారు. పోలవరం– బనకచెర్ల అనుసంధాన ప్రాజెక్టుకు సంబంధించిన వివరాల డీపీఆర్ త్వరలో సమర్పిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ప్రాజెక్టు పనులను త్వరగా ముందుకు తీసుకెళ్లడానికి తక్షణ అనుమతులు మంజూరు చేయాలని కేంద్రమంత్రిని సీఎం చంద్రబాబు అభ్యర్థించారు. శుక్రవారం ఉదయం కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషీతో సీఎం సమావేశమై ఏపీలో గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులకు సహకారంపై చర్చించారు. పీఎం సూర్యఘర్ యోజన కింద 20 లక్షల ఎస్సీ, ఎస్టీ గృహాలకు సోలార్ రూఫ్ టాప్ కేటాయింపులు ఇవ్వాలని కేంద్రమంత్రిని కోరారు. కేంద్రం సహకరిస్తే పునరుద్పాదన ఇంధన వినియోగంలో ఏపీ.. భవిష్యత్‌లో దేశానికి మార్గనిర్దేశం చేయగలదని అన్నారు. ఆపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో భేటీ– అయిన సీఎం చంద్రబాబు.. ఏపీలో వ్యూహాత్మక రక్షణ, ఏరో స్పేస్ ప్రాజెక్టులపై చర్చించారు. సీఎం వెంట కేంద్రమంత్రులు రామ్మోహన్ నాయుడు, చందరశేఖర్, ఎంపి లావు కృష్ణదేవరాయులు తదితరులు ఉన్నారు.

## డ్రైనేజీ పనులను ప్రారంభించిన కేంద్ర మంత్రి



**ముషీరాబాద్, 23 మే (నిఘా న్యూస్):** గాంధీనగర్ డివిజన్ వి.వి.గిరి నగర్, అరుంధతి నగర్, నింకిన్ గల్లి, టిఆర్టి క్వార్టర్స్, ఆర్టీసీ క్రాస్ రోడ్లలో సివరేజ్ వాటర్ పైప్లైన్ పనులు కోటి 26 లక్షలు వ్యయంతో చేపట్టినపనులను శాఖమంత్రి కిషన్ రెడ్డి, శాసనసభ్యులు ముఠా గోపాల్ స్థానిక కార్పొరేటర్ పావనితో కలసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఆఫీసర్ రాణప్రతాప్ సింగ్ ఆర్డీఓ సాయిరాం, మున్సిపల్ జోనల్ కమిషనర్ రవికిరణ్, వాటర్ వర్క్స్ జీ యం రామక్రిష్ణ, డిఈ గీత, సన్నీ, జిఎం కార్తీక్ రెడ్డితో పాటు బిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు ముఠా జైసింహ, డివిజన్ ప్రెసిడెంట్ రాకేష్ కుమార్, కార్యదర్శి శ్రీకాంత్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆకుల శ్రీనివాస్ పూన్నా సత్యనారాయణ, మీడియా ఇన్చార్జ్ ముచ్చ కుర్తి ప్రభాకర్, పాశం రవి, గడ్డమీద శీను, వెంకటేష్, దేవయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు వరంగా ముఖ్యమంత్రి సహాయ నిధి



**ఉప్పల్, మే 23 (నిఘా న్యూస్):** సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు వరంగా మారిందని ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందుముల పరమేశ్వర్రెడ్డిపేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్రెడ్డి అర్హులందరికీ కూడా సీఎంఆర్ఎఫ్ కింద మెడికల్ బిల్లులు సకాలంలో చెల్లిస్తున్నట్టుగా తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గం చెందిన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పెరబోయిన సోమేష్ రూ.12.5వేలు, గాడే సందీప్ రూ.60 వేలు, వినోద్ రూ.2.22 లక్షలు,సత్యనారాయణ రూ.60 వేలు చొప్పున మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో నాచారం డివిజన్ అధ్యక్షులు బండారి శ్రీకాంత్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వి.ఎస్.ప్రకాష్ రెడ్డి, ఈగ ఆంజనేయులు ముదిరాజ్, హెచ్ఆర్ మోహన్, నెమలి కొండ సునీల్, నర్సింగరావు,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రసన్న ఆంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవం



**అల్వాల్, మే 23 (నిఘా న్యూస్):** ఓల్డ్ అల్వాల్ గ్రంథాలయం పక్కన గల ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయంలో 78వ వార్షికోత్సవ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. వంశపారంపర్య నిర్వహకులు కృష్ణంరాజు ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. భక్తి శ్రద్ధలతో సత్యనారాయణ స్వామి వ్రతం చేశారు. భక్త బృందం భక్తి పాటలు పాడి భక్తులను పరవశింపజేశారు. తదనం తరం అన్న ప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## హిందువులపై దాడులను సమైక్యంగా ఎదుర్కోవాలి

### ముస్తాబాద్ బిజెపి ప్రధాన కార్యదర్శి బాద నరేష్




**ముస్తాబాద్, మే 23(నిఘా న్యూస్):** కరీంనగర్ నగరంలో నిర్వహించిన హిందూ ఏక్తా ర్యాలీకి రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం చీకోడ్ గ్రామానికి చెందిన బిజెపి నాయకులు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ముస్తాబాద్ మండల ప్రధాన కార్యదర్శి భాద నరేష్ మాట్లాడుతూ దేశంలో హిందువులపై జరుగుతున్న అకృత్యాలను ప్రతి హిందూ బాంధవుడు బాధ్యతగా ఉగ్ర దాడులను అరికట్టాలని పేర్కొన్నారు. భారతీయులుగా వివిధ పార్టీలకు చెందిన హిందువులందరూ పార్టీలకతీతంగా ఐకమత్యంతో హిందూ సమాజంపై జరుగుతున్న దాడులపై స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు రాజు యాదవ్, పిట్ల ఎల్లం, గున్నాల వెంకటస్వామి బీజేవైఎం నాయకులు గున్నాల సాయి గౌడ్, గూడ బాలేశ్వర్ రెడ్డి గున్నాల రమేష్ గౌడ్ కాంపల్లి ప్రశాంత్ ఆశ హరీష్ రంజిత్ అమర్ ఎనగందుల కృష్ణ, నేపాల్, లింగం, మల్లయ్య బాలమల్లు దేవయ్య భాను తదితరులు పాల్గొన్నారు.

## అంబర్ పేట తహసిల్దార్గా అన్వర్ హుస్సేన్



**అంబర్పేట, మే 22(నిఘా న్యూస్):** అంబర్ పేట మండల కొత్త తహసిల్దార్గా మహమ్మద్ అన్వర్ హుస్సేన్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ తాహసిల్దార్గా పనిచేసిన వీరబాయి చౌటుప్పల్ తహసిల్దార్గా బదిలీపై వెళ్లారు. ఆమె స్థానంలో నల్గొండ జిల్లా కొండ మల్లేపల్లి మండలం తాసిల్దార్గా పనిచేసిన అన్వర్ హుస్సేన్ ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా తహసిల్దార్ అన్వర్ హుస్సేన్ మాట్లాడుతూ కార్యాలయానికి వివిధ పనుల మీద వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో పనులు జరిగేలా చర్యలు తీసుకుంటానన్నారు.

### రాయలసీమ సమగ్రాభివృద్ధికి...

# మహానాడులో తీర్మానాలు చేయాలి

- సీమ ముఖ్య మంత్రులు ఈ ప్రాంతానికి మొండి చేయి చూపించారు
- బాబు, జగన్ ప్రాజెక్టులు, పరిశ్రమల నిర్మాణాల నిధులు ఇవ్వలేదు
- సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ డిమాండ్



**కడప మే 23 (నిఘా న్యూస్):** ఈనెల 25 నుండి 29 వ తేదీ వరకు కడప కేంద్రంగా జరగబోతున్న తెలుగు దేశం పార్టీ మహానాడు సందర్భంగా, భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్), సిపిఎం కడప జిల్లా కమిటీ జిల్లా సమగ్ర అభివృద్ధిపై ప్రెస్ మీట్ నిర్వహించింది. ఈ ప్రెస్ మీట్లో సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్ర శేఖర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ.రామ్మోహన్, వి.అన్వేష్, జిల్లా కమిటీ సభ్యులు బి.దస్తగిరి రెడ్డి, కే.శ్రీనివాసులురెడ్డి, సిపిఎం నగర కమిటీ సభ్యులు చంద్రారెడ్డి పాల్గొన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్), సిపిఎం కడప జిల్లా కార్యదర్శి జి.చంద్ర శేఖర్ మాట్లాడుతూ కడప నగరంలో తెలుగుదేశం పార్టీ మహానాడు 2025 మే 25 నుండి 29 వరకు భారీ ఎత్తున నిర్వహిస్తున్నారని తెలిపారు. దేశవ్యాప్తంగా ఉన్న టిడిపి శ్రేణులు హాజరవుతున్నట్లు టిడిపి ప్రభుత్వ పెద్దలు ప్రకటించారని అన్నారు. ఈ టిడిపి మహానాడు లో కడప జిల్లా సమగ్ర అభివృద్ధికి చిత్తశుద్ధితో నిధులు ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. నవ్యాంధ్రప్రదేశ్కు మొదటి టిడిపి ప్రభుత్వ సీ.ఎం.చంద్రబాబు నాయుడు గాని, రెండవ సీ.ఎం.వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గాని, ఇరువురు గతంలో రాయలసీమ వాసులై సీఎంలుగా పని చేశారని, జిల్లాలోని ప్రాజెక్టులు, పరిశ్రమల నిర్మాణాల పూర్తికి నిధులు ఇచ్చిన పరిస్థితి లేదని వారు నిలదీశారు. "సేయిల్" ఆధ్వర్యంలో కడప భారీ ఉక్కు పరిశ్రమ నిర్మాణానికి, రాష్ట్ర విభజన చట్టం 2014 లో, పార్లమెంటు, రాష్ట్రపతి సాక్షిగా హామీ ఇచ్చారని, దానిని ఎప్పటిలోపు ఒప్పించి నిర్మిస్తారో మహానాడులో ప్రకటించాలని వారు కోరారు.

కే.సీ.కెనాల్ పై భాగంలో, కె.సి.కెనాల్ నీటి స్థిరీకరణ కోసం గుండ్రేవుల రిజర్వాయర్ను, కుందూ నదిపై జూలదరాసశి, రాజోలి శంకుస్థాపనలకే పరిమితమై నిధుల కొరతతో పూర్తి కాలేదని వెంటనే నిధులు ప్రకటించాలని కోరారు. శ్రీశైలం వెనుక కృష్ణ జలాలను రాయలసీమ కరువు ప్రాంతాలకు గ్రావిటీ ద్వారా తరలింపుకై సిద్దేశ్వరం భారీఅలుగు ఆనకట్ట నిర్మించాలన్నారు. కడప నగర జనాభా తీవ్రంగా నానాటికి పెరుగుతోందని, నగరం పెద్ద ఎత్తున విస్తరిస్తోందని, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం కోసం, మంచినీటి సప్లై అవసరాల కోసం నిధులు కేటాయించాలని కోరారు. ట్రిబుల్ ఐటీ అభివృద్ధి నిధులు కేటాయించాలన్నారు. గతంలో పులివెందుల కేంద్రంగా హార్టికల్చర్ అంతర్జాతీయ ఎగుమతుల "గ్రేడింగ్ సెంటర్" ఉండేదని దాన్ని పునరుద్ధరించాలన్నారు. చేనేత టెక్స్టైల్స్లు జమ్మలమడుగు, పొద్దుటూరులో నిర్మాణాలు పూర్తి కాలేదని, కొత్త మాధవరంలో సుమారు రెండు వేల మగ్గాలు ఉన్నాయని, అక్కడ మరో చేనేత టెక్స్టైల్స్ కేంద్రం నిర్మాణం జరగాలని వారు తెలిపారు. కొప్పర్తి ఇండస్ట్రియల్ కారిడార్ లో యువతకు ఉపాధి అవకాశాలు అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు, జిల్లాలో ఖయలాపడ్డ, మూతపడిన పరిశ్రమలను వందల సంఖ్యలో ఉన్నాయని వాటిని తెరిపించాలని కోరారు.

## మల్టీస్పోర్ట్స్ కాంప్లెక్స్ డిజైన్ను పరిశీలించిన ఎమ్మెల్యే

### పాల్గొన్న జోనల్ కమిషనర్, కార్పొరేటర్ ప్రభుదాస్ అధికారులు



**మౌలాలి, మే 23 (నిఘా న్యూస్):** మీర్పేట్ హెచ్బీ కాలనీ డివిజన్లోని బండబావి ప్రాంతం సందర్శించి మల్టీస్పోర్ట్స్ కాంప్లెక్స్ చివరిదశ డిజైన్ను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్తో కలిసి ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బండబావి ప్రాంతంలో మల్టీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి కావలసినటువంటి డిజైన్ ప్రణాళిక రావడంతో సంతోషం వ్యక్తం చేస్తూ డిజైన్ను పరిశీలించి, త్వరలోనే ఈ పనులు మొదలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని జోనల్ కమిషనర్ని కోరడం జరిగింది. అనంతరం డివిజన్ కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మాట్లాడుతూ బండబావి ప్రాంతంలో మల్టీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి సంబంధించి కృషి చేస్తున్న, సహకరిస్తున్న జిహెచ్ఎంసి కమిషనర్, ఎమ్మెల్యే, జోనల్ కమిషనర్లకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. త్వరలోనే ప్రణాళిక ప్రకారం పనులు ప్రారంభమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని వారిని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాప్రా డిప్యూటీ కమిషనర్ జగన్ నాయక్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేందర్, యు బి డి డైరెక్టర్ అన్నపూర్ణ, ఏ.ఈ. లింగారావు, వర్క్ ఇన్స్పెక్టర్ చారి, శ్రీనివాస్, డిజైన్ కన్సల్టెన్సీ ప్రతినిధులు, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాసరెడ్డి, వంజరి ప్రవీణ్ కరిపే, బీఆర్ఎస్ నాయకులు గుమ్మడి జంపాల్ రెడ్డి, ఉల్లెం బాలరాజు, సాయి కుమార్, నిసార్ అహ్మద్ గోరి, వేణు గౌడ్, వాసు చారి, మధు ముదిరాజ్, దండెం నరేందర్, నరసింహ గౌడ్, సంజయ్ నాయక్, శ్యామ్ సుందర్ పాత్రో తదితరులు పాల్గొన్నారు.

## సీతారాంనగర్లో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



### డివిజన్ సమగ్రా భివృధికి కృషి : కార్పొరేటర్ శ్రావణ్

**మల్కాజిగిరి, మే 23 (నిఘాన్యూస్):** మల్కాజిగిరి డివిజన్ సమగ్రాభివృధికి కృషి చేస్తున్నానని స్థానిక కార్పొరేటర్ శ్రవణ్ అన్నారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని సీతారాం నగర్, బలరాం నగర్ లో దాదాపు 38 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టబోయే సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రవణ్ మాట్లాడుతూ ఈ కాలనీలో గతంలో రోడ్డు పై పొంగి పొర్లుతున్న మురుగు నీటి నివారణకు ఇదే స్థలంలో భూగర్భ డ్రైనేజీ వేయడం జరిగిందని చెప్పారు. పూర్తి స్థాయిలో మురుగు నీరు బైటకు రావడం ఆగడంతో ఇదే స్థలంలో సీసీ రోడ్డు పనులను చేపట్టడం జరిగిందన్నారు. సమస్య తీవ్రత వల్ల ప్రత్యేక నిధులు ద్వారా ఈ పనులను చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఇందుకు సహకరించిన మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ రాష్ట్ర కార్యదర్శి ఇలాంబర్తి (ఐఏఎస్)కి కార్పొరేటర్ ధన్యవాదాలు తెలియజేశారు. అభివృద్ధి పనులు చేపట్టినందుకు ఈ సందర్భంగా స్థానికులు కార్పొరేటర్ శ్రవణ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ నవీన్,రమేష్, శ్యామల, ప్రేమ్, రవి, బన్ సోడే, సూరజ్ సింగ్,నందు యాదవ్, మురళి,బాబాన్ సింగ్, రాఘవేంద్ర, నవీన్, పవన్, ఎస్ పీ రాజ్, వెంకటేష్, కుమార్, సతీష్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలపై అవగాహన కల్పించిన పోలీసులు



**నారాయణపేట, మే 23 (నిఘా న్యూస్):** ప్రజలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సైబర్ నేరాగళ్ళ పట్ల జాగ్రత్తగా ఉండాలని, అలాగే వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని జిల్లా కేంద్రంలోనీ ఓల్డ్ బస్టాండ్ సావర్కర్ చౌరస్తాలో నారాయణపేట పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ నారాయణ మాట్లాడుతూ ప్రజలు సైబర్ నేరాలపై పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురికారాదని వాట్సాప్, ఫేస్బుక్ లో వచ్చే లింకులను ఓపెన్ చేయరాదని, తక్కువ ధరకే ఆన్లైన్లో వస్తువులు దొరుకుతున్నాయని చాలామంది తెలియకుండా డబ్బులు పంపించడం జరుగుతుంది. ఆన్లైన్ రుణ యాప్స్ నుండి డౌన్లోడ్ చేసుకుని లోన్స్ తీసుకోవడం వలన వాళ్లు పెట్టే బాధలకు భరించలేక చాలామంది చనిపోవడం జరుగుతుందని, చైన్ మార్కెటింగ్ కి దూరంగా ఉండాలని, సులభంగా డబ్బులు సంపాదించాలని ఆశ ఉండరాదని, అలాంటి వాటి పట్ల అప్రమత్తంగా ఉండి తోటి వారికి సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించాలని తెలిపారు. సైబర్ నేరాలు నుండి మోసపోతే వెంటనే 1930, 100డయల్కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రజలు, వాహనదారులు రోడ్డు ప్రమాదాలు నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని కోరారు. ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని అవగాహన కల్పించారు. ప్రజలు మత్తు పదార్థాలకు బానిసలు కారాదని గంజాయి డ్రగ్స్ మద్యం, ధూమపానం మొదలైనవి వాడటం వలన మానసిక శారీరక సమస్యలతో పాటు ఆర్థిక సమస్యలు ఏర్పడి దొంగతనాలకు పాల్పడి తద్వారా అసాంఘిక కార్యకలాపాలు చేస్తూ చివరికి ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రజలకు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి మంచి అలవాట్లను అలవర్చుకోవాలని కోరారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ప్రతిరోజు యోగ, ధ్యానం చేయాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, యువకులు, ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు



**మహబూబాబాద్, మే 23 (నిఘా న్యూస్):** బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం నాయకులు రామకృష్ణారెడ్డి, శ్రీలత ప్రథమ కూతురు సంగీత రెడ్డి, నవనీత్ రెడ్డిల వివాహం శుక్రవారం మహబూబాబాద్లో ఘనంగా జరిగింది. ఆహ్వానం మేరకు పెళ్లికి హాజరైన మహబూబాబాద్ శాసనసభ్యులు మురళి నాయక్, మాజీ మంత్రి డిఎస్ రెడ్యానాయక్, మహబూబాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎంపీ మాలోత్ కవిత, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు, మహబూబాబాద్ మాజీ శాసనసభ్యులు శంకర్ నాయక్, విప్లవ చైతన్య నాయకుడు(ఐదు సార్లు ఎమ్మెల్యే) గుమ్మడి నరసయ్య, మహబూబాద్ మాజీ సర్పంచ్ నెహ్రు నాయక్,మాజీ సర్పంచ్ నెలకుర్తి వెంకట్ రెడ్డి ఈ వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

## కోనాయిపల్లిలో పెద్దమ్మ తల్లి జాతర

### ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మహిపాల్ రెడ్డి



**తూప్రాన్, మే 23 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మండలంలోని కోనాయిపల్లి గ్రామంలో పెద్దమ్మ తల్లి వార్షికోత్సవ జాతర వేడుకలు ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. కొనయిపల్లి దేవాలయ ప్రాంగణం మిరుమిట్లు గొలిపే కాంతులతో విరాజిల్లుతూ చూపరులను ఆకర్షణకు కలగజేస్తుంది. ఇందులో భాగంగా శుక్రవారం పండితుల మంత్రోచ్చారణలతో గజ స్తంభ ప్రతిష్టాపన చేయడం జరిగింది, అనంతరం చిట్కుల మహిపాల్ రెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాన్ని జరిపించి అమ్మవారి ఆశీర్వాదాలు పొందారు, అనంతరం ముదిరాజ్ సంఘ సభ్యులు వారి శాలువాతో ఘనంగా సన్మానించారు. శనివారం అమ్మవారికి బోనాలు సమర్పించే కార్యక్రమం కొనసాగుతుంది. ఈ జాతర ఉత్సవాల్లో ముదిరాజ్ సంఘం సభ్యులు గ్రామ పెద్దలు మహిళలు భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 11 మందికి జైలు శిక్ష

### ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సిహెచ్ సుధాకర్ రావు



**అంబర్పేట, మే 22 (నిఘా న్యూస్):** అంబర్పేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో 11మందికి డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో జైలు శిక్ష పడినట్లు ఇన్స్పెక్టర్ సిహెచ్. సుధాకర్ రావు తెలిపారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వీరంతా రెండోసారి డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికారని చెప్పారు. ఇందులో ఒకరికి గరిష్ఠంగా ఏడు రోజుల జైలు శిక్ష పడిందని, మిగతా పదిమందికి ఒక్కొక్కరికి నాలుగు రోజుల చొప్పున జైలు శిక్ష పడిందని వెల్లడించారు. తాగి వాహనాలు నడపడం నేరమని, ఒకటికంటే ఎక్కువ సార్లు డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికితే వారికి ఖచ్చితంగా ఎక్కువ రోజులు జైలు శిక్ష పడుతుందని ఇన్స్పెక్టర్ హెచ్చరించారు.

## హబ్సిగూడలో హనుమాన్ శోభయాత్ర

**హబ్సిగూడ, మే 23 (నిఘా న్యూస్):** హబ్సిగూడ డివిజన్లోని హబ్సిగూడ స్ట్రీట్ నెంబర్-1లో ఉన్న శ్రీ మహంకాళి రామ మందిరం లో హనుమాన్, జహెన్మోత్సవం(జయంతి) సందర్భంగా హనుమాన్ శోభాయాత్ర నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా జరిగిన శోభాయాత్రలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కంది శ్రవణ్ రెడ్డితో పాటు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బాబురావు, డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయకుమార్, ధర్మకర్తలు ధర్మరాజు, డివిజన్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వాసు నాయక్, మహేందర్, మేదరి శ్రీనివాస్, మహేందర్, ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.





హనుమత్ జయంతిని పురస్కరించుకుని శ్రీ ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు పాలపర్తి సంధ్యారాణి విద్యానగర్, ఆడికెమెట్ ప్రాంతాలలోని హనుమంతుని దేవాలయంలో పురోహితులకు నూతన వస్త్రాలు, చెప్పులు, గొడుగులు,మంచి నీళ్ల సీసాలు,దక్షిణ అంద చేశారు. హనుమత్ జయంతిని పురస్కరించుకుని హనుమాన్ దేవా లయంలో వస్త్రాలు తదితర వస్తువులు అందచేశారు. మన ఆచారాలు ముందు తరాలవారికి తెలియాలని, అందుకు విశేషమైన రోజులలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వేణు గీతిక,రమణ,భాస్కర శర్మ పాల్గొన్నారు.

– విద్యానగర్, మే 23 (నిఘా న్యూస్):

## వెంకటయపల్లిలో ఆధ్వానంగా డ్రైనేజీ కాలువలు



**తూప్రాన్, మే 23 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మండలంలోని వెంకటయపల్లి గ్రామ వీధుల్లో చెత్త చెదారంతో పేరుకుపోయిన బస్తి డ్రైనేజీ కాలువలు. ఒకటవ వార్డ్ లోని డ్రైనేజీలు చెత్త పేరుకు పోయి అధ్వానంగా మారాయి. వచ్చేది వర్షాకాలం సీజన్ కావడంతో దోమలు ఈగలు ఇళ్లలోకి వ్యాపించి రోగాల బారిన పడే దుస్థితి దాపిరిస్తుందని గ్రామస్తులన్నారు, ఏ ఒక్క డ్రైనేజీ శుభ్రంగా లేకపోవడంతో గ్రామస్తులు కల్పించుకొని సెక్రెటరీతో మొరపెట్టుకున్నా స్పందించడం లేదని గ్రామస్తులు ఆరోపించారు. తక్షణమే గ్రామంలో సూచి శుభ్రత పై దృష్టి సారించాలని వారన్నారు.

## సిద్ధయ్యకు చెవిరెడ్డి హర్షిత్ నివాళులు



**చంద్రగిరి, మే 23 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం గాదంకి పంచాయతీ గుడివారిపల్లి చెందిన వైఎస్ఆర్ సీపీ నేత గిరి పెద్దనాన్న సిద్దయ్య ఆకస్మికంగా మృతి చెందారు.ఆ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు వైఎస్ఆర్ సీపీ ఉమ్మడి చిత్తూరు జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి శుక్రవారం ఆ గ్రామానికి చేరుకుని సిద్ధయ్య భౌతిక కాయానికి పూల మాల వేసి అంజలి ఘటించారు.మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు.

## కొనసాగుతున్న యువజన కాంగ్రెస్ శిక్షణ తరగతులు



**హైదరాబాద్, మే 23 (నిఘా న్యూస్):** రాహుల్ గాంధీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైట్ టీ షర్ట్ ఉద్యమానికి నాంది పలుకుతూ తెలంగాణ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర బాలవికాస కేంద్రంలో మూడు రోజులపాటు శిక్షణ తరగతులను నిర్వహిస్తోంది. రెండవ రోజు శుక్రవారం ముఖ్య అతిథులుగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మేడ్చల్ నియోజకవర్గం ఇన్చార్జి జంగయ్య యాదవ్ లు హాజరయ్యారు. కరుణ, ఐక్యత, అహింస, సమానత్వం, అందరికీ పురోగతి అంశాలపై శిక్షణ తరగతులు నిర్వహించారు. శిక్షణ తరగతులకు ఉప్పల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ హాజరయ్యారు.ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శివ చరణ్ రెడ్డి, తెలంగాణ ఇంచార్జి ఖలీల్ భాయ్, మేడ్చల్ అధ్యక్షులు బొమ్మోక్ అజయ్, మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్, సచిన్, మల్లాపూర్ ఉపాధ్యక్షులు వినేష్, శ్రీకాంత్ ఉప్పల్ నాయకులు పాల్గొన్నారు.

# టిబి రోగులు భయపడాల్సిన అవసరం లేదు

- ప్రభుత్వ ఆసుపత్రుల్లో పూర్తి వైద్యం చేస్తున్నారు
- టిబి అలర్ట్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో కిట్లు అందజేత
- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**షాద్‌నగర్, మే 23(నిఘా న్యూస్):** పూర్వం క్షయ (టీబి) వ్యాధి అంటే ఖచ్చితంగా చనిపోతామన్న భయం ఉండేదని, కానీ ఇప్పుడు టీబి పేషెంట్లకు ఎలాంటి భయం అవసరం లేదని మంచి పౌష్టికాహారం తీసుకుని మందులు వాడితే క్షయ వ్యాధి తగ్గిపోతుందని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిలో టీబి అలర్ట్ ఇండియా ఆధ్వర్యంలో టీబీ పేషెంట్లకు న్యూట్రిషన్ కిట్లను ఎమ్మెల్యే శంకర్ అందజేశారు. ఈ కార్యక్రమం షాద్ నగర్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి సారధ్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ టిబి వ్యాధిగ్రస్తులకు తెలంగాణ ప్రభుత్వం ఖరీదైన మందులను ఉచితంగా అందజేయడంతో పాటు ప్రతి రోగికి ప్రతి నెల పోషకాహారం కోసం ప్రతి పేషంట్ అకౌంట్లో వెయ్యి రూపాయలు జమ చేస్తుందని అన్నారు. క్రమం తప్పకుండా మందులు తీసుకున్నట్టయితే వారి ఆరోగ్యాలు మెరుగుపడతాయని అన్నారు. టీబి అలర్ట్ ఆఫ్ ఇండియా స్వచ్ఛంద సంస్థ అందజేస్తున్న ఈ కిట్లను పేషెంట్లు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ సంస్థ పంపిణీ చేస్తున్న న్యూట్రిషన్ కిట్లలో మూడు కిలోల గోధుమపిండి మూడు కిలోల బియ్యం ఒక కిలో కందిపప్పు ఒక కిలో పల్లీలు, అరకిలో బెల్లం ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. క్షయ వ్యాధి లక్షణాలను డాక్టర్ విజయలక్ష్మి వివరిస్తూ రెండు వారాలకు మించి దగ్గు జ్వరము, రాత్రిపూట చెమటలు పట్టడం బరువు తగ్గడం చాతిలో నొప్పి ఉన్నట్లయితే వారికి క్షయ వ్యాధి ఉండవచ్చని అన్నారు. ఈ లక్షణాలు ఉన్నవారు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి తెమడ పరీక్ష చేసుకోవచ్చని తెలిపారు. అదేవిధంగా ఎక్స్ రే కూడా తీసుకోవచ్చని దీనివల్ల రోగం ఉందా లేదా నిర్ధారించు కోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి ఇంచార్జ్ డాక్టర్ విష్ణు వైద్యాధికారులు హెల్త్ ఎడ్యుకేటర్ జి.శ్రీనివాసులు మార్కెట్ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు చెంది తిరుపతిరెడ్డి టిబి సూపర్వైజర్లు రవికుమార్ షఫీ సంధ్య ఆరోగ్య సిబ్బంది అన్వర్ లింగం గౌస్ ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీనగర్, శాంతినగర్ శ్మశాన వాటికలకు మహర్దశ

- రాజీవ్ కళ్యాణ మండపం పనులకు రూ.85 లక్షల నిధులు
- నిధుల మంజూరు పత్రాలను అందచేసిన కార్పొరేటర్ రజితా రెడ్డి



**ఉప్పల్, మే 23 (నిఘా న్యూస్):** ఉప్పల్ గాంధీనగర్ లోని రాజీవ్ కళ్యాణ మండపం బ్యాలెన్స్ పనులను చేపట్టేందుకు రూ. 85 లక్షల నిధులను మంజూరు చేయించినట్టుగా కార్పొరేటర్ రజిత రెడ్డి పేర్కొన్నారు. దీంతో పాటు ఉప్పల్ డివిజన్‌లోని శ్మశానాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్టుగా చెప్పారు. ఉప్పల్ డివిజన్ లోని గాంధీనగర్ శ్మశానవాటిక అభివృద్ధి, మరమ్మతు పనులకు రూ. 87 లక్షలు, శాంతినగర్ శ్మశానవాటిక అభివృద్ధి, మరమ్మతు పనులకు రూ. 90 లక్షల నిధుల మంజూరు అయ్యాయి. శుక్రవారం శాంతి నగర్ ,ఇందిర నగర్,గాంధీ నగర్ కాలనీ వాసులకు మంజూరు పత్రాలను రజితారెడ్డి అంద చేశారు. ఈ నిధులతో వెయిటింగ్ హాల్, ప్రహరీగోడ నిర్మాణాలు, ఇతర మైనర్ మరమ్మతులను చేపట్టనున్నట్టుగా ఈ సందర్భంగా కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బాకారం లక్ష్మణ్, ఏ సూరి యాదగిరి, లింగంపల్లి రామకృష్ణ,తిక్కా ప్రకాష్,బోనగిరి దాస్,మండల తిరుపతి, అలుగుల అనిల్,జనగాం రామకృష్ణ,గుండె అశోక్, గుండె సాయిలు, ఒక్కసు బాలనర్సింహ,మద్దురి కుమార్, తోకటి నర్సింహా, గంజాయి మహేష్, బాకారం మల్లుకార్జున్, ఒక్కసు నరేందర్, గుండె పూనెందర్, మండల నాగరాజు, కుందనపెల్లి రాజు, ఏసురి సురేష్, దప్పు లక్ష్మణ్, దప్పు నందు,కొక్కొండ యాదగిరి,ఎడ్ల అగ్రిపరాజు,అల్వాలా భాస్కర్, జనగాం రామకృష్ణ, కొక్కొండ నర్సింగరావు,తుప్రాన్ చెంద్ర మౌళి, ఎడ్ల చెందర్, వినోద్, ఎలాముల బాబు,అనిత ,నాని చిన్ని , రేణుక అశ్విని తదితరులు పాల్గొన్నారు.

# కంటి శుక్లాలను నిర్లక్ష్యం చేయవద్దు

**సరోజినీ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మోదిని**



**హైదరాబాద్, మే 23 (నిఘా న్యూస్):** కంటి శుక్లాలు సాధారణంగా వయసు పైబడిన వారిలో మొదలవుతాయని సరోజినీ దేవి కంటి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మోదీని వెల్లడించారు. కంటి శుక్లాలను నిర్లక్ష్యం వహిస్తే పూర్తి అంధకారం సంభవించే ఆస్కారం ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరంలోని మెహందీ పట్నం పరిధిలోని సరోజినీ దేవి ప్రభుత్వ కంటి ఆసుపత్రిలో వివిధ కంటి అనారోగ్య సమస్యలతో సందర్శించిన ప్రజలకు తనతో పాటు, కంటి వైద్య నిపుణులు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. కంటి శుక్లాల సమస్యతో ఓ.పి వైద్య విభాగంలో రోజుకి 150 నుండి, 200 మంది వరకు సందర్శిస్తారని తెలిపారు. నెలకు 700 మంది నుండి, 800 మందికి శస్త్ర చికిత్స చేయడం జరుగుతుందని గణాంకాలతో సహా తెలిపారు. కంటి శుక్లాలను తొలగించి అద్దాన్ని అమర్చడం జరుగుతుందన్నారు. తద్వారా తిరిగి యధా విధంగా కంటిచూపు కనిపిస్తుందని స్పష్టంగా వివరించారు. కంటి శుక్లాలు రావడానికి కారణాలు తెలిపారు. వయసు పై పడటం, సూర్యరష్మికి అధికంగా గురి కావడం, మధుమేహం, ధూమపానం, తదితర కారణాలు తెలిపారు. లక్షణాలు పేర్కొన్నారు. కంటి చూపు మసక బారడం(మబ్బుగా) కనిపించడం సూచించిన సంకేతాన్ని నిర్లక్ష్యం వహిస్తే మాత్రం శస్త్ర చికిత్స చేయడం కష్టతరం అవుతుందని, ఫలితాలు సైతం అనుకున్నంత పరిమాణంలో రాకపోవచ్చని పేర్కొన్నారు. కావున కంటి అనారోగ్య సమస్యలు కనిపించిన వెంటనే సంబంధిత డాక్టర్లను సంప్రదించడం ఉత్తమం అని కోరారు.

# కరాటే విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రధానం




**హుజురాబాద్, మే 23 (నిఘా న్యూస్):** హుజురాబాద్ పట్టణంలోని స్థానిక న్యూ కాకతీయ ఉన్నత పాఠశాలలో గ్లోబల్ ఫోటోకాన్ కరాటే అసోసియేషన్ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు ఎస్కే జలీల్ ఆధ్వర్యంలో బెల్ట్ మెరిట్ టెస్టులో కరాటే విద్యార్థులు విజయం సాధించిన సందర్భంగా విద్యార్థులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సన్మాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న హుజురాబాద్ టౌన్ సిఐ టీ. కరుణాకర్ తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్, బెల్ట్ మెరిట్ టెస్టులలో విజయం సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరాటే ను తన వృత్తిగా ఎంచుకొని ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్దుతు వారి భవిష్యత్తుకు మంచి పునాది వేస్తున్న కరాటే మాస్టర్ ఎస్కే జలీల్ ను అభినందించారు. కరాటే విద్యార్థులను మానసికంగా పరిపక్వత చెందునట్లు చేయడమే కాకుండా శారీరకంగా దృఢ పరుస్తుందని, అదేవిధంగా కరాటే పిల్లలలో ఆత్మ స్థైర్యాన్ని పెంపొందిస్తూ వారు సమాజంలోని ఏ సమస్యనైనా ఎదుర్కో వడానికి సంసిద్ధులుగా తీర్చిదిద్దుతుందని అన్నారు.ముఖ్యంగా ఆడపిల్లలు ధైర్యంగా ముందడుగు వేస్తూ తమను తాము రక్షించుకోవడానికి కరాటే దోహదపడుతుందని వారు విశ్వాసాన్ని వ్యక్తపరిచినారు. కార్యక్రమంలో %శ్రీ%వెన్కె పల్లి గ్రామ మాజీ సర్పంచ్ కొండా గణేష్, అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ మాజీ అధ్యక్షులు ఖలీద్ హుస్సేన్ ,ప్రైవేట్ కాలేజ్ ప్రిన్సిపాల్ పెండ్యాల రాజిరెడ్డి, కరాటే అసోసియేషన్ గౌరవాధ్యక్షులు అంబాల ప్రభాకర్, రాజ్ కుమార్, టి.గోపాల్, కరాటే మాస్టర్లు ఎస్కే జానీ,శ్రీనాథ్ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.



మహేశ్వరం గేటు వద్ద రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటుతున్న సిబ్బంది పైకి ద్విచక్ర వాహనం దూసుకురావడంతో ఒక వృద్ధుడికి స్వల్ప గాయాలు కావడం జరిగింది.మహేశ్వరం నియోజకవర్గంలో పలు వివాహ వేడుకల్లో పాల్గొని మహేశ్వరం నుండి హైదరాబాద్ వైపుగా వెళ్తున్న మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు పి.సబితా రెడ్డి మహేశ్వరం గేటు వద్ద జరిగిన సంఘటనను చూసి కాన్వాయ్ ఆపి బాధితుడుని పరామర్శించారు. హాస్పిటల్‌కు పంపించి దాతృత్వం చాటుకున్నారు. వారితో పాటు మహేశ్వరం నియోజక వర్గం బిఆర్ఎస్ పార్టీ సెక్రటరీ సామ మహేందర్ రెడ్డి, వెంకట్ రాజిరెడ్డి, బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి, బిమిడి జంగారెడ్డి, నందినేని నరేందర్ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం ఎస్టి సెల్ మాజీ అధ్యక్షులు లచ్యా నాయక్, మహేశ్వరం మండలం పి.ఎ. సి.ఎస్ డైరెక్టర్ కాడమోని ప్రభాకర్ వద్ది శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

– మహేశ్వరం, మే 23(నిఘా న్యూస్):

## అంబర్ పేటలో ఆపరేషన్ చబుత్రాను అమలు చేయాలి

**ఈస్ట్ జోన్ డిసిపికి వినతి పత్రం సమర్పించిన నేతలు**



**అంబర్‌పేట, మే 23 (నిఘా న్యూస్):** అంబర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఆపరేషన్ చబుత్రా కార్యక్రమాన్ని అమలు చేయాలని కోరుతూ బిసి విద్యార్థి విభాగం నాయకుడు రాజశేఖర్ గంగపుత్ర,ప్రేమ్ నగర్ నేతాజీ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మైలారం రాజు, నాయకులు తిరుపతి గుప్తా, రాజు నేత, ఉదయ్ తదితరులు శుక్రవారం ఈస్ట్ జోన్ డిసిపి బాలస్వామిని కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రేమ్ నగర్, ఓల్డ్ ప్రేమ్ నగర్, పోలీస్ లైన్ గవర్నమెంట్ స్కూల్ లకోటియా, హొటల్ గ్రీన్ ల్యాండ్, పటేల్ నగర్, బాపునగర్ రఘునాథ్ నగర్, దుర్గా నగర్ తదితర ప్రాంతాలలో ఈవ్ టీజింగ్, ఆకతాయిల వేధింపులు, అసాంఘిక కార్యక్రమాలు అధికమయ్యాయని వారు డిసిపికి వివరించారు. కొందరు యువకులు రాత్రి వేళలో బస్తీలో ప్రధాన కూడళ్ళు,రోడ్లపై గుంపులుగా జులాయిగా తిరుగుతూ పాన్ షాప్ ల వద్ద, హొటల్లో వద్ద కూర్చొని బస్తీలలో అరుగులపై కూర్చొని మద్యం, గంజాయి సేవిస్తూ స్థానికంగా నానా గొడవలు సృష్టిస్తున్నారని వారు పేర్కొన్నారు. మద్యం మత్తులో నేరాలకు పాల్పడడం, ఒకరితో ఒకరు గొడవలు పడడం చేస్తున్నారని వారు తెలిపారు. ఆపరేషన్ చబుత్రా కార్యక్రమం ద్వారా ఆకతాయిలు, తాగుబోతుల ఆగడాలను అరికట్టాలని వారు విజ్ఞప్తి చేశారు.

## సీసీ రోడ్డు డ్రైనేజీ పనులకు శంకుస్థాపన



**రైల్వేకోడూరు, మే 23 (నిఘా న్యూస్):** రైల్వేకోడూరు పట్టణం, రంగా నాయుకుని పేటలో అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా రూ. 20 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్ మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని టీడీపీ పార్టీ ఇంచార్జ్, కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి, ప్రభుత్వ విప్, రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కూడ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన మా ప్రధాన లక్ష్యం. సీసీ రోడ్డు అండర్ డ్రైనే జ్ వసతుల వల్ల స్థానికులకు మేలు చేకూరుతుంది. ఇది అభివృద్ధికి బలమైన నిదర్శనం అని పేర్కొన్నారు. ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మాట్లాడుతూ ప్రజల బాగోగుల కోసమే ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది. ఈ రహదారి నిర్మాణం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన రవాణా సదుపాయాలు లభిస్తాయి. అలాగే అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ కారణంగా పరిసర ప్రాంతాల్లో శుభ్రత చోటు చేసుకుంటుంది. ఇది ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే దిశగా చేసిన మరో కీలక అడుగని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి తాతం శెట్టి నాగేంద్ర పలువురు ఎన్డీఏ కూటమి నేతలు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నేడు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ సమావేశం



**మహేశ్వరం, మే 23(నిఘా న్యూస్):** తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో నేటి శనివారం సాయంత్రం మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమావేశం నిర్వహించినట్లు మహేశ్వరం నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జ్ ఎర్ర చంద్రమోహన్ తెలిపారు. పార్టీ సంస్థాగత బలోపేతం, జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ కార్యక్రమాల రివ్యూ, వచ్చే స్థానిక ఎన్నికల సమయత్తంపై ముఖ్య నాయకులు, కార్యకర్తలతో చర్చించనున్నారన్నారు. జిల్లా, మండల, డివిజన్, బ్లాక్ స్థాయిలో పదవులు ఆశించేవారు పార్టీ పెద్దలకు తమ వినతులను తెలియజేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, ఇందిరమ్మ కమిటీ మెంబర్లు, బూత్ అధ్యక్షులు, దేవాలయ, మార్కెట్ కమిటీ సభ్యులు, మండల, జిల్లా, డివిజన్ స్థాయి నాయకులు, మహిళా నాయకురాళ్లు, పార్టీ అన్ని విభాగాల ప్రతినిధులు పాల్గొనాలన్నారు. తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా అబ్జర్వర్స్, స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి, తారాసింగ్, సంతోష్, జైభీమ్ నియోజకవర్గ ఇన్చార్జి వినోద్ పాల్గొంటారని పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు కోరారు.



ఎర్రపాలెం మండలం రామాపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కొమ్మూరి గోపాలరావు మాతృమూర్తి సుశీలమ్మ శుక్రవారం కన్నుమూశారు. సుశీలమ్మ మృతి చెందారనే వార్త తెలిసి బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు.

- ఖమ్మం, మే 23 (నిఘా న్యూస్):



రాందేవ్ రావ్ ఆసుపత్రి సీఈఓ యోబు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గడ్డమీద బాలరాజు, నవీన్ రెడ్డి, నాగరాజు యాదవ్, కైలాష్, కిరణ్, మహేందర్ నాయక్, శ్రీనివాస్ రెడ్డి, ఆర్కే పటేల్ శ్రావణ్ లు ఆయనను శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

- కూకట్‌పల్లి, మే 23 (నిఘా న్యూస్)

## క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం అందజేత

**జిల్లా ఆసుపత్రి ఆర్ఎంఓ డా. చంద్రకృష్ణ**




**శేరిలింగంపల్లి, మే 23 (నిఘా న్యూస్):** క్షయ వ్యాధి నిర్మూలనలో భాగంగా క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం అందించడం కోసం ప్రభుత్వము వారికి పౌష్టికాహార కిట్ అందించడం జరుగుతుందని జిల్లా ఆసుపత్రి కొండాపూర్ ఆర్ఎంఓ డాక్టర్ చంద్రకృష్ణ అన్నారు. క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార ఇట్లు అందజేయడం జరిగింది. ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ చంద్రకృష్ణ మాట్లాడుతూ క్షయ వ్యాధికి సంబంధించిన పరీక్షలు, మందులు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు అలాగే ప్రతి క్షయ వ్యాధిగ్రస్తునికి పోషణ బత్యం నిమిత్తం నెలకు వెయ్యి రూపాయలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో డాక్టర్ చంద్ర కృష్ణ, బీములు సూపర్వైజర్, సతీష్ స్టాటిస్టికల్ అసిస్టెంట్, సంతోష్ కుమార్ హెల్త్ విజిటర్, ప్రసన్నలత ల్యాబ్ టెక్నీషియన్ పాల్గొన్నారు.

## పార్క్ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయండి

**తిరుపతి మున్సిపల్ కమిషనర్ ఎన్.మౌర్య**



**తిరుపతి, మే 23(నిఘా న్యూస్):** నగరపాలక సంస్థ పరిధిలోని భూపాల్ హౌసింగ్ కాలనీలోని పార్క్ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ పరిధిలోని 50వ వార్డులోని భూపాల్ హౌసింగ్ కాలనీ, తదితర ప్రాంతాల్లో అభివృద్ధి, పారిశుద్ధ్య పనులను కమిషనర్ పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో చేయాల్సిన పనుల గురించి ప్రజలు కమిషనర్ కు వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ భూపాల్ హౌసింగ్ కాలనీలోని పార్క్ ను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. అలాగే సీసీ రోడ్లు ఏర్పాటు చేసేందుకు పరిశీలన చేయాలని అన్నారు. ప్రధాన రహదారి పక్కన వెళుతున్న మురుగునీటి కాలువ నీరు రోడ్డుపైకి రాకుండా తీసుకోవాల్సిన చర్యలపై కూడా ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. అలాగే పారిశుద్ధ్య పనులు మరింత మెరుగ్గా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజనీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, ఏసిపి మూర్తి, డి.ఈ. వెంకటప్రసాద్, సర్వేయర్ కోటేశ్వర రావు, శానిటరీ సూపర్ వైజర్ సుమతి తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతిలో ఘనంగా టీడీపీ మహానాడు

**సుగుణమ్మను సన్మానించిన జగన్నాథం మిత్ర బృందం**



**తిరుపతి, మే 23 (నిఘా న్యూస్):** తిరుపతి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా మహానాడు కార్యక్రమాన్ని టిడిపి తిరుపతి ఇన్ చార్జి ఎపిజి, బీసీ చైర్మన్ మాజీ ఎమ్మెల్యే మన్నూరు సుగుణమ్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక కపిల తీర్థం వద్దనున్న తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు తిరుపతి నియోజకవర్గ మహానాడు కార్యక్రమాన్ని తిరుపతి ఇన్ చార్జి సుగుణమ్మ, రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, మాజీ ఎంపీ స్థానిక నాయకులతో కలిసి ఘనంగా నిర్వహించారు. మిని మహానాడు సభలో కొన్ని తీర్మానాలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా తిరుపతి నియోజకవర్గంలోని నాయకులకు పలు రకాల పదవులను ఇవ్వడం టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడుకి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కు పార్టీలోని పలువురు మంత్రులకు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి పార్టీ బీసీ నాయకులు వేలూరు జగన్నాథం తన మిత్ర బృందంతో కలిసి మాజీ ఎమ్మెల్యే మన్నూరు సుగుణమ్మను సన్మానించారు.

# వర్షాకాలంలో చేపట్టవలసిన పనులపై సమీక్ష




**శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్**

**శేరిలింగంపల్లి, మే 23 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలు చేపట్టవలసిన అభివృద్ధి పనులు వర్షాకాలంలో చేపట్టవలసిన చర్యలు పై అన్ని డివిజన్లో కార్పొరేటర్లు అధికారులతో కలిసిశేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ బోరడే శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో జరిగిన కార్పొరేటర్ల సమీక్షా సమావేశంలో జోనల్ కమిషనర్ హేమంత్ బోరడే ఐఏఎస్, కార్పొరేటర్లు మంజుల రెడ్డి, చందానగర్, వి సింధు ఆదర్శ రెడ్డి, భారతి నగర్ డివిజన్, మేట్టు కుమార్ యాదవ్ పటాన్చెరువు డివిజన్, వి గంగాధర్ రెడ్డి గచ్చిబౌలి డివిజన్, బి.రాజ్ కుమార్ యూసఫ్ కూడా డివిజన్, దేదీప్య వెంగళరావు నగర్ జగదీశ్వర్ గౌడ్ మాదాపూర్ డివిజన్, పుష్ప యాదవ్ రామచంద్రపురం డివిజన్, జిహెచ్ఎంసిలోని అన్ని సర్కిల్ల ఉప కమిషనర్లు, సూపర్ టెండింగ్ ఇంజనీర్, గేమ్స్ ఇన్స్పెక్టర్ అధికారులతో కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ హేమంత్ బోర?డే మాట్లాడుతూ అన్ని విభాగల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, సమిష్టి కృషి తో శేరిలింగంపల్లి నియోజకవర్గంను అన్ని రంగాలలో అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై చర్చించడం జరిగింది. పెండింగ్‌లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులను ఆదేశించారు. అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడలని, నాలల విస్తరణ పనులను వేగవంతం చేయాలని, పనులలో జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని, వర్షాకాలం లోపు పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని, నాలల విస్తరణ పనులు వేగవంతం చేయాలని పేర్కొన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల మౌలిక వసతులు ఏర్పాటుకు కృషి చేయాలని జోనల్ కమిషనర్ హేమంత్ బోర?డే తెలిపారు.

## మైనర్లు వాహనం నడిపితే యజమానికి జైలు శిక్ష తప్పదు

- **ఏడాది పాటు వాహనం ఆర్ సి రద్దు**
- **పట్టుబడిన మైనర్ 25సంవత్సరాలు వచ్చే వరకు డ్రైవింగ్ లైసెన్స్ మంజూరు చేయం**
- **63 కేసుల్లో నెల రోజుల్లో 14 వానాల ఆర్.సి రద్దు**
- **అంబర్‌పేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సిహెచ్ సుధాకర్ రావు**



**అంబర్‌పేట, మే 23(నిఘా న్యూస్):** మైనర్లు డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే వాహనం ఇచ్చిన యజమానికి జైలు శిక్ష తప్పదని అంబర్ పేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సిహెచ్.సుధాకర్ రావు హెచ్చరించారు. మైనర్లకు వాహనాలు నడపాలని ఎవరు ప్రోత్సహించ కూడదని చెప్పారు. మైనర్లకు కూడా శిక్ష ఉంటుందన్నారు. పట్టుబడిన వాహనం రిజిస్ట్రేషన్ ను ఏడాది వరకు క్యాన్సిల్ చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే వాహనం నడుపుతూ పట్టుబడిన మైనర్ 25సంవత్సరాలు వచ్చే వరకు అతనికి డ్రైవింగ్ లైసెన్స్ కూడా మంజూరు కాదని పేర్కొన్నారు. ఒక నెల రోజుల్లో 63కేసుల్లో మైనర్లు పట్టుబడ్డారని తెలిపారు. ఇందులో 14 వాహనాల రిజిస్ట్రేషన్ రద్దయిందని వెల్లడించారు. త్వరలోనే మిగతా వాటి రిజిస్ట్రేషన్ కూడా రద్దు అవుతుందని చెప్పారు. అందుకే మైనర్లకు ఎవరు కూడా వాహనాలు ఇవ్వొద్దని సూచించారు. మైనర్ల డ్రైవింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టి విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నామని ఇన్స్పెక్టర్ పేర్కొన్నారు.

## క్షయ వ్యాధి నివారణ శిబిరాలను వినియోగించు కోవాలి



**జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవీందర్ యాదవ్**

**వికారాబాద్, మే 23 (నిఘా న్యూస్):** టిబి ముక్త భారత్ అభియాన్ లో భాగంగా వైద్య శిబిరాలు నిర్వహించి, క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయడం జరుగుతుందని, క్షయ వ్యాధి లక్షణాలు ఉన్నవారు, తదితర అనారోగ్యాలతో ఉన్నవారు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారి, జిల్లా క్షయ వ్యాధి నివారణ అధికారి డాక్టర్ రవీందర్ యాదవ్ ప్రజలతో కోరారు. కొడంగల్ నియోజక వర్గంలోని అంగడి రాయచూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని రుద్రారం గ్రామ పరిధిలోని రైతు వేదికలో వైద్య ఆరోగ్య అధికారిణి డాక్టర్ బుస్రా ఫాతిమా ఆధ్వర్యంలో క్షయ వ్యాధి నిర్ధారణ శిబిరం నిర్వహించారు. జిల్లా క్షయ వ్యాధి నివారణ వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవీందర్ యాదవ్ వైద్య శిబిరాన్ని సందర్శించి, క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 120 మంది శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారని తెలిపారు. అందులో 41 మందికి వ్యాధి లక్షణాలు ఉన్నట్లు గుర్తించి, క్షయ వ్యాధి నిర్ధారణ నిమిత్తం కొడంగల్ పట్టణ కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలోని ప్రయోగశాలకు స్వీకరించిన తెమడ పరీక్షలకు, ఎక్సరే పరీక్షలకు పంపించడం జరిగిందని పేర్కొన్నారు. వ్యాధి నిర్ధారణ అయితే ప్రభుత్వ ఆసుపత్రులలోనే నాణ్యమైన వైద్య సేవలు అందుతాయని ప్రజలకు భరోసా కల్పించారు. శిబిరాన్ని మధుమేహ వ్యాధిగ్రస్తులు, అధిక రక్తపోటు ఉన్న ప్రజలు, క్యాన్సర్ బాధితులు, డయాలసిస్ బాధితులు, గతంలో క్షయ వ్యాధి ఉన్న వారి కుటుంబ సభ్యులు సద్వినియోగం చేసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్షయ వ్యాధి క్షేత్రస్థాయి పర్యవేక్షణ అధికారి రఫీ, ఆరోగ్య సహాయకులు మధుసూదన్ రెడ్డి, ల్యాబ్ టెక్నీషియన్ మహేష్, ఎం. ఎల్. హెచ్. పి లక్ష్మీబాయి, ఆరోగ్య కార్యకర్త అనంతలక్ష్మి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్య సేవలను వినియోగించు కోవాలి

**డిసిహెచ్ఎస్ అధికారి డాక్టర్ ఆనంద్**



**తాండూరు, మే 23 (నిఘా న్యూస్):** ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డి సి హెచ్ ఎస్ అధికారి డాక్టర్ ఆనంద్ వెల్లడించారు. పర్యవేక్షణలో భాగంగా బషీరాబాద్ మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్ కుమార్ గౌడ్ తో ఆసుపత్రిలో కలియ తిరుగుతూ ఓ.పి వైద్య విభాగం, ఐ.పీ వైద్య విభాగం, ఔషధాల నిల్వ కేంద్రాన్ని పరిశీలించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఓ.పి వైద్య విభాగంలో అధిక మంది ప్రజలు సద్వినియోగం చేసుకోవడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ల కొరతా ఉందని, 14 మంది డాక్టర్లు కావలసిన చోట, 4గురు డాక్టర్లతోనే వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. వైద్య విధాన పరిషత్ ఉన్నత అధికారులు తనకు అనుమతి ఇస్తే కాంట్రాక్ట్ పద్ధతిన డాక్టర్లను భర్తీ చేసుకుని, రోగులకు 24 గంటలు వైద్య సేవలు అందించడానికి సౌకర్యంగా ఉంటుందని వివరించారు. డాక్టర్ల భర్తీ నిమిత్తం వైద్యశాఖ ఉన్నత అధికారులకు ప్రతిపాదనలు పంపించడం జరుగుతుందని పేర్కొన్నారు. రూపాయలు 10 కోట్ల నిధులతో నూతన ఆసుపత్రి భవనం నిర్మాణంలో ఉందని, నూతన భవన నిర్మాణం పూర్తి అయితే అన్ని సౌకర్యాలు సమకూర్చడం జరుగుతుందని వెల్లడించారు. తద్వారా మండల పరిధిలోని ప్రజలకు 24 గంటలు నాణ్యమైన వైద్య సేవలు అందుతాయని ప్రజలకు భరోసా కల్పించారు. ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు సుఖ ప్రసవాలు జరిగే విధంగా కృషి చేయాలని నర్సింగ్ సిబ్బందికి సూచించారు. గర్భిణీ స్త్రీలు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని సద్వినియోగం చేసుకుని సుఖ ప్రసవాలు చేసుకోవాలన్నారు. వారు నూతనంగా డి సి హెచ్ ఎస్ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మొదటిసారి ఆరోగ్య కేంద్రానికి సందర్శించడంతో డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది వారికి పూలమాలలతో, శాలవాలతో ఘనంగా సన్మానించి, ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎం. ఓ డాక్టర్ శ్రీధర్ గౌడ్, నర్సింగ్ సిబ్బంది ఉన్నారు.

## చిలుకానగర్‌లో హనుమాన్ శోభాయాత్ర



**చిలుకానగర్, మే 23 (నిఘా న్యూస్):** హనుమ జయంతి సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గం కుమ్మరికుంట చిలుకానగర్ డివిజన్‌లో రెబెల్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ హనుమాన్ శోభాయాత్ర భక్తిశ్రద్ధలతో కన్ను పండుగ జరిగింది. శోభాయాత్రకు ముఖ్య అతిథులుగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి చింతల నిర్మల రెడ్డి కుటుంబ సభ్యులు, రాజేష్ ముదిరాజ్ లు హాజరై పూజలు చేశారు. స్వామి చిలుకా నగర్ లో జై శ్రీరామ్ నినాదాలు ప్రతిధ్వనించాయి. శ్రీ ఆంజనేయ స్వామి జన్మదినం సందర్భంగా ప్రజలకు హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలియజేయటం జరిగింది. యువత నిర్వహించిన బైక్ ర్యాలి హనుమంతుల వారి పట్ల భక్తికి, ధైర్య సాహసాలకు గుర్తుగా జరుపుకొంటున్న ఓ సంబర యాత్రను తలపించింది. శ్రీరాముల సేవలో ఆంజనేయ స్వామి చూపిన అంకితభావం,విశ్వాసం నిజమైన భక్తికి కొలమానాలు.మనం ఏ మార్గంలో నడిచిన,అది ధర్మమార్గం కావాలి..హనుమంతుల వారి ఆదర్శాలు పాటిస్తూ,దేశం కోసం, సమాజం కోసం సేవ చేయాలని యువతకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెబెల్స్ యూత్ ప్రెసిడెంట్ ఉదయ్ భాస్కర్, నవకాంత్, గుణ, రాజేష్, సన్నీ పెద్ద ఎత్తున యువత, రామ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలను ఆదుకుంటున్న ముఖ్యమంత్రి సహాయనిధి

**కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్**



**హుజురాబాద్, మే 23 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఆరోగ్యం పట్ల,పరిస్థితి బాగోలేక ఇబ్బందుల పాలైనవారికి సీఎంరిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా ఆదుకుంటుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. శుక్రవారం హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జమ్మికుంట పట్టణ, మండల, వీణవంక, ఇళ్ళందకుంట మండలాలకు చెందిన 86 మంది లబ్దిదారులకు సుమారు 30 లక్షల విలువ చేసే చెక్కులను లబ్దిదారులకు అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ లబ్ధిదారులు చెక్కులను వెంటనే బ్యాంక్‌లో డిపాజిట్ చేసుకోవాలని, తమ దగ్గరికి వచ్చిన వెంటనే చెక్కులను పంపిణీ చేస్తున్నామని అన్నారు. రాజకీయాలతో సంబంధం లేకుండా అర్హులైన ప్రతి లబ్దిదారునికి అందజేస్తామని తెలిపారు.

## నిరుపేదలకు అండగా ఇందిరమ్మ ఇండ్ల పథకం



**మహేశ్వరం, మే 23(నిఘా న్యూస్):** ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరుపేదలకు అండగా ఉంటుందని 17వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ నవీన్ గౌడ్ అన్నారు. జల్పల్లి మున్సిపాలిటీ 17వ వార్డులో ఇందిరమ్మ ఇండ్లు అర్హులకు మంజూరైన పత్రము ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు వైయస్సార్, నేడు రేవంత్ రెడ్డి పేదల సొంతింటి కలలను నిజం చేస్తున్నారన్నారు. నిరుపేదలకు అండగా ఇందిరమ్మ ఇండ్ల పథకం ఉంటుందని ఆర్థిక స్థోమత లేక నిరుపేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీ ల అమలులో భాగంగా ఈ పథకాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టి రాష్ట్రంలో ఇండ్లు లేని నిరుపేదల అందరికీ ఈ పథకం ప్రజా ప్రభుత్వంలో నమోదు చేసుకున్న అర్హులందరికీ దశలవారీగా వారి సొంతింటి కలను నెరవేర్చుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులైన కెంచె శ్రీకాంత్, వార్డ్ ఆఫీసర్ లోకేష్ పాల్గొన్నారు.

## ముగిసిన వేసవి శిక్షణా శిబిరం



**హిమాయత్‌నగర్, మే 23 (నిఘా న్యూస్):** విద్యార్థుల్లో ప్రతిభను పెంపొందించడానికి రూపొందించిన కార్యక్రమాలలో భాగంగా ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ హై స్కూల్ ఇటీవలే సమ్మర్ క్యాంప్-2025 శుక్రవారం విజయ వంతంగా ముగిసిందని ఆక్స్ ఫర్డ్ గ్రామర్ స్కూల్ కరస్పాండెంట్ కట్టా ప్రభాకర్ తెలిపారు. ఇందులో సృజనాత్మకతను రేకెత్తించే ఊహాత్మక కథ చెప్పే సెషన్‌ల నుండి వాల్ హ్యాంగింగ్‌లు, కీచైన్ తయారీ, బొటనవేలు పెయింటింగ్, క్లే మోడలింగ్, బాటిల్ పెయింటింగ్ వంటి ఆర్ట్, క్రాఫ్ట్ వర్క్‌షాప్ లు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సెషన్‌లు వారిలో కళాత్మకను పెంచడమే కాకుండా చక్కటి నైపుణ్యాలను కూడా మెరుగు పరిచాయని తెలిపారు. విద్యార్థులు నిప్పులేని వంట తరగతులతో పాటు రుచికరమైన వంటకాలను నేర్చుకున్నట్లు తెలిపారు. పజిల్ వర్క్ వంటి కార్యకలాపాలు నైపుణ్యాలను పదును పెట్టడానికి సహాయపడ్డాయని చెప్పారు. ఈ శిబిరంలో జుంబా, యోగా, కరాటే, ఆత్మరక్షణపై సాధికారత సెషన్‌లతో ఫిట్‌నెస్, వెల్నెస్‌నుపై అవగాహన కల్పించామన్నారు. ఫోటోగ్రఫీ సెషన్ ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని పేర్కొన్నారు.

# గండిగూడ ఫామ్ హౌజ్ పై పోలీసుల దాడి

### సౌండ్ సిస్టమ్, హుక్కా పరికరాలు స్వాధీనం
### కేసు నమోదు చేసిన పోలీసులు



**రాజేంద్రనగర్, మే 23(నిఘా న్యూస్):** శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధి గండిగూడ గ్రామంలోని ఎంఆర్జీ ఫామ్ హౌజ్ లో హైదరాబాద్ ప్రాంతానికి చెందిన కొందరు వ్యక్తులు హుక్కా తాగుతూ, పెద్ద మొత్తంలో డీజే శబ్దాలతో స్థానిక ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్నారని గ్రామస్థులు పోలీసులకు సమాచారం ఇచ్చారు.దింతో ఫామ్ హౌజ్ చేరుకున్న పోలీసులు. 12మంది వ్యక్తులు ఆయా శాఖలకు సంబందించిన అధికారుల నుండి ఎటువంటి అనుమతి తీసుకోకుండా ఫార్మ్ హౌస్ నందు పార్టీ చేసుకుంటున్నారు. శంషాబాద్ పోలీసులు వారిని అదుపులోనికి తీసుకొని వారి వద్ద నుండి స్పీకర్ బాక్స్ లను,హుక్కా తాగడానికి ఉపయోగించే పరికరాలను స్వాధీనం చేసుకొని, వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఇన్స్పెక్టర్ కె.నరేందర్ రెడ్డి తెలిపారు.

## వైభవంగా శ్రీ నల్ల పోచమ్మ విగ్రహా ప్రతిష్ట



**రాజేంద్రనగర్, మే 23(నిఘా న్యూస్):** వేధపండితుల మంత్రోచరణల మధ్య శ్రీ నల్ల పొచమ్మ దేవాలయ విగ్రహా ప్రతిష్టాపన మహొత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. అత్తాపూర్ డివిజన్ హైదర్గూడ శ్రీనల్ల పొచమ్మ దేవాలయ విగ్రహా ప్రతిష్టాపన ఉత్సవాలను డాక్టర్ బాబు జగ్జీవన్రామ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత మూడు రోజుల పాటు జరిగిన,ఈ మహొత్సవాలు శుక్రవారం ముగిశాయి. ఉదయం 5 గంటలకు మండప పూజలు, హొమాలు, అగస్యసంగర్తనాసం రత్న న్యాసం, బోజన్యాసం, ధాతున్యాసం, ఉదయం 7:36 నిమిషాలకు యంత్ర ప్రతిష్ట, విగ్రహప్రతిష్ట,కలశ ప్రతిష్ట,ఉదయం 9 గంటలకు కళాణ్యాసం, నేత్రమేళనం,10 గంటలకు బలిప్రధానం,ధేను దర్శశనం జయ్యాదిహొమం, పూర్ణాహుతి,11 గంటలకు కుంభాభిషేకం, బ్రహ్మణ ఆశీర్వచనం, హారతి, మంత్రపుష్ప తీర్థప్రసాద వినియోగం, మహాఅన్నతర్పణం, 12 గంటలకు మహా అన్నదానం నిర్వహించారు. సాయంత్రం బోనాలను మహిళలు తీసుకువచ్చి అమ్మవారికి నైవేధ్యం సమర్పించారు. పోతరాజుల విన్యాసాలు, బ్యాండ్ వాయిద్యాలు, యువత కేరింతల మధ్య భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విగ్రహ ప్రతిష్టపన మహొత్సవాల్లో పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దేవాలయ కమిటీ నిర్వహకులు భారీ ఏర్పాట్లు చేశారు.

## స్విమ్స్ ఉద్యోగస్తులకు అన్యాయం జరగ నివ్వం


### బిఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి శీనప్ప




**తిరుపతి, మే 23 (నిఘా న్యూస్):** బిఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి శీనప్ప ఆధ్వర్యంలో స్విమ్స్లో సుమారు 570పోస్టులకు రాబోవు నోటిఫికేషన్ ద్వారా గత పాతిక సంవత్సరాలుగా ఇక్కడ పనిచేస్తున్నటు వంటి వారికి అన్యాయం జరుగుతుందని, వారి ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని సిబ్బంది వినతి పత్రం అందజేశారు. అలాగే 10 సంవత్సరాల కంటే ఎక్కువ కాలం పని చేస్తున్న ఉద్యోగస్తులకు టైం స్కేల్ అమలు చేయాలని, టీటీడీ ఆసుపత్రుల్లో పనిచేసే ఉద్యోగులకు ఉచిత చికిత్స, ఆరోగ్య సేవలను అందించాలని స్విమ్స్ డైరెక్టర్ కు మెమొరాండం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఎంఎస్ స్విమ్స్ ప్రెసిడెంట్ హేమారాణి స్వర్ణలత ఓం నాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జేమ్స్ పై దాడి దుండగులపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలి

### దళిత సంఘాల నేతలు



**తిరుపతి, మే 23(నిఘా న్యూస్):** ఈ నెల 15వ తేదీన జేమ్స్ పై జరిగిన దాడికి సంబంధించి తిరుపతి జిల్లా అడిషనల్ ఎస్పీ రవిమనోహరాచారి నీ వారి ఆఫీసులో కలిసి జేమ్స్ పై హత్యాయత్నం చేసిన దుండగులపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది.సానుకూలంగా స్పందించిన ఏఎస్పీ రవిమనోహరాచారి తప్పనిసరిగా దుండగులపై హత్యాయత్నం కేసు నమోదు చేస్తామని,ఈ ఘటనతో సంబంధం ఉన్న ఏ ఒక్కరినీ వదలం అని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ భవన్ చైర్మన్ పరమశివన్ , ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు అంబేద్కర్ స్టార్ కృష్ణ,వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రసాద్ రావు ,ఆర్.పి. ఐ.దక్షిణాది రాష్ట్రాల అధ్యక్షులు పి.అంజయ్య, ప్రముఖ దళిత నాయకులు ధన శేఖర్, రమేష్, ఇంద్రముని, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన సిపిఎల్ సీజన్ క్రికెట్ పోటీలు

- జాతీయ స్థాయిలో ఆడేందుకు సిపిఎల్ పునాది కావాలి
- కమిషనర్,తుడా ఉపాధ్యక్షులు మౌర్య



**తిరుపతి, మే 23 (నిఘా న్యూస్):** రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా ఎంతో ప్రతిష్టాత్మకంగా తిరుపతి ఎస్వి స్టేడియం వేదికగా నిర్వహిస్తున్న చిత్తూరు ప్రీమియర్ లీగ్ సీజన్-1 (సిపిఎల్) శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నగరపాలక సంస్థ కమిషనర్, తుడ ఉపాధ్యక్షులు మౌర్య ఏసీఏ ఇన్ఫ్రాస్ట్రక్చర్ చైర్మన్, చిత్తూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు విజయ్ కుమార్, కార్పొరేటర్లు నరసింహ చారి, నరేంద్ర, గ్యారీసన్ కాంట్రాక్టర్ హేమంత్ కుమార్ రెడ్డి,ఎడిఫై డైరెక్టర్ ప్రణీత్, మారుతి హాస్పిటల్ అధినేత డాక్టర్ మారుతి కృష్ణతో కలిసి సిపిఎల్-1 ప్రారంభించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ ఐపీఎల్ స్థాయిలో తిరుపతిలో సిపిఎల్ నిర్వహించడం నిజంగా అభినందనీయమన్నారు. ఈ టోర్నీలో రంజి, స్టేట్, డిస్టిక్ క్రీడాకారులు ఆడుతుండడం ఎంతో గొప్ప విషయం అని, ఇది వారి భవిష్యత్తుకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ సీపీఎల్ క్రీడాకారులకు పునాదికావాలని, క్రీడాకారులు తమ ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశిస్తున్నాన న్నారు. సీడీసీఏ అధ్యక్షులు విజయకుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భారతదేశానికి ఆడాలని క్రికెట్ ఆడుతున్నాను అంటారు, కానీ అది ఎలా సాధించాలి అనే దానిపై చాలామందికి అవగాహన లేదన్నారు. సరైన అవకాశాలు లేకపోవడం, ఇన్ఫ్రాస్ట్రక్చర్ లేకపోవడం కూడా అందుకు ఒక కారణమని దీనిని దృష్టిలో పెట్టుకునే ఎసిఏ గ్రామస్థాయి నుంచి ఇన్ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి చేయాలని ముఖ్య సంకల్పంతో ఉందని పేర్కొన్నారు. టాలెంట్ ఉండి ఏ ఒక్క క్రీడాకారుడు తమ ప్రతిభకు అవకాశం లేదని బాధపడకూడదనే ఉద్దేశంతోనే ఈ సిపిఎల్ ను ప్రారంభించడం జరిగిందన్నారు.ఈ సిపిఎల్ ద్వారా ఏపీఎల్,ఐపిఎల్, జాతీయ స్థాయికి ఎదిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని,దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్క క్రీడాకారుడు తమ ప్రతిభను నిరూపించుకోవాలన్నారు. అంతేకాక ఉమ్మడి చిత్తూరు జిల్లా నుంచి ఎక్కువమంది ఏపీఎల్, ఐపిఎల్ ఆడాలన్నదే లక్ష్యంగా తాము ముందుకు వెళుతున్నామని సూచించారు. అందులో భాగంగానే త్వరలో అండర్ 16 ప్రత్యక్ష మ్యాచులు కూడా నిర్వహించనున్నట్లు క్రికెట్ విజయ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి రవి,కోశాధికారి గిరి ప్రకాష్,ఉపాధ్యక్షులు శ్రీధర్ కుమార్, శ్రీనివాసమూర్తి, మురళీ యాదవ్,జాయింట్ సెక్రెటరీ సతీష్ యాదవ్, ఈసీ మెంబర్స్ హరి ప్రసాద్,శివప్రసాద్,పసుపులేటి శివప్రసాద్, జెన్ కిరణ్, రంజి ప్లేయర్ రాకేష్,డిస్నేన్ కమిటీ చైర్మన్ సత్య శ్రీనివాస్,డి.వి రమణ,అధిక సంఖ్యలో క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి

### బూటకపు ఎన్ కౌంటర్లో మృతులకు సిపిఐ నివాళి




**ఖమ్మం, మే 23 (నిఘా న్యూస్):** మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని మధ్య భారతంలో ఆదివాసీలపై జరుగుతున్న ప్రచ్ఛన్న యుద్ధాన్ని ఆపాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ డిమాండ్ చేశారు. ఆదివాసీల అంతం కోసం దండకారుణ్యంలో నెలకొన్న ప్రకృతి సంపదను కాజేసేందుకే మావోయిస్టుల మాటున ఆదివాసీలను తరిమివేస్తున్నారని ఆయన ఆరోపించారు. శుక్రవారం సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో కర్రెగుట్ట అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా దండి సురేష్ మాట్లాడుతూ, మధ్య భారతంలో మావోయిస్టు కార్యకలాపాల కారణంగా అపారమైన ఖనిజ సంపద రక్షించబడిందని ఇప్పుడు ఆ సంపదను దోచుకునేందుకే ఆపరేషన్ కగార్ ప్రారంభమైందన్నారు. విదేశాలతోనూ, ఉత్తర భారతంలోని అనేక మిలిటెంట్ గ్రూపులతో శాంతి చర్చలు జరిపిన కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో శాంతి చర్చలు జరిపేందుకు ఎందుకు స్పందించడం లేదని సురేష్ ప్రశ్నించారు. ఇటీవల కాలంలో ఆపరేషన్ కగార్ పేరుతో జరిగిన బూటకపు ఎన్ కౌంటర్లపై న్యాయవిచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు,బిజి క్లెమెంట్, పోటు కళావతి, మహ్మద్ సలాం,తాటి వెంకటేశ్వరరావు,సిహెచ్ సీతామహాలక్ష్మి, -మిడికంటి వెంకటరెడ్డి, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శులు ఇటికాల రామకృష్ణ, నానబాల రామకృష్ణ, సిపిఐ జిల్లా సమితి సభ్యులు తాటి నిర్మల, యానాలి సాంబశివరెడ్డి, ఏనుగు గాంధీ, నూనె శశిధర్, జ్వాలా నర్సింహారావు, నంబూరు శంకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన బాలల సంఘం వేసవి శిక్షణ శిబిరం



**మొవ్వ, మే 23 (నిఘా న్యూస్):** కృష్ణాజిల్లా బాలల సంఘం ఆధ్వర్యంలో గత 15 రోజుల నుండి చినముత్తేవి గ్రామంలో సమ్మర్ క్యాంపు లో శిక్షణ పొందిన బాలబాలికలు శుక్రవారం చినముత్తేవి గ్రామంలో రావూరి అజయ్ భవన్ నందు శుక్రవారం సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించ బడినాయి. దేశభక్తి గీతాలు , పర్యావరణం ,సైన్స్ వివిధ అంశాల మీద కళారూపాలు ప్రదర్శించడం జరిగింది. గతంలో మాదిరిగా పిల్లలు ఆడుకునే వాతావరణం లేదు. సెల్ ఫోన్లు,టీ వీ లకు అంటుకుని పోతున్నారు .ఎదిగే వయసులో వారు వారి చుట్టూ ఉన్న ప్రపంచాన్ని పరిచయం చేయాలి, ఇరుగు పొరుగు పిల్లలు భిన్నమైన పాఠశాలకు వెళుతుంటారు సెలవులు వారి మధ్య స్నేహాన్ని పెరగడానికి సువర్ణ అవకాశంగా పిల్లలకు వేసవి సెలవుల్లో సరదాగా నేర్చుకోవడంలో వారికి ఆనందం వస్తుంది. బాలలు వేసవి శిబిరాలు అందుకు వేదికగా ఎవరి ప్రాంతంలో వారు పిల్లలు ఉన్న తల్లిదండ్రులు ఆసక్తిగా శుక్రవారం నాటి కార్యక్రమానికి విచ్చేశారు. 30 మంది పిల్లలతో 15రకాల దేశభక్తి గీతాలు అలాగే నృత్య రూపకాలు,డాన్స్ ప్రోగ్రామ్స్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా బాల సంఘం కన్వీనర్ కీర్తి, మొవ్వ మండలం బాలల కన్వీనర్ శ్రీలక్ష్మి, గ్రామ పెద్దలు రావూరి రమేష్ ,మేరీ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శీలం నారాయణరావు, గ్రామస్తులు భోగాది చంద్రశేఖర్, విష్ణు దాస్ సత్యనారాయణ, నాగ బసవయ్య, కె.సూర్యనారాయణ శివ రామకృష్ణ, సాయి, శివ లీల, దేవరపల్లి మణి, పామర్తి వెంకటలక్ష్మి,తల్లి దండ్రులు పాల్గొన్నారు. ముగింపులో పిల్లలకి ప్రైజ్ డిస్ట్రిబ్యూషన్ గ్రామస్తులతో అందించటం జరిగింది.

# జూన్2 నుండి నాణ్యమైన విత్తనాల పంపిణీ

- ప్రారంభించనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- అగ్రీ వర్సిటీ ఉపకులపతి డాక్టర్.అల్దాస్ జానయ్య



**రాజేంద్రనగర్, మే 23(నిఘా న్యూస్):** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో రైతులకు నాణ్యమైన విత్తనాలను పంపిణీ చేసే కార్యక్రమాన్ని జూన్ 2వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ప్రారంభించనున్నారని, ఉపకులపతి డాక్టర్.అల్దాస్ జానయ్య ప్రకటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జూన్ 2వ తేదీన ప్రతి రెవెన్యూ గ్రామానికి చెందిన 3-5 మంది అభ్యుదయ రైతులకు విశ్వవిద్యాలయం నుండి అందజేయనున్న నాణ్యమైన విత్తన సంచుల పంపిణీ కార్యక్రమం లాంఛనంగా ప్రారంభం కానున్నదన్నారు. ఈ విత్తన వారోత్సవాలలో భాగంగా జూన్ 3వ తేదీ నుండి, వ్యవసాయ విశ్వవిద్యాలయ కేంద్రాల నుండి పేర్కొనబడిన పంటలు విత్తనాలను విశ్వవిద్యాలయం రైతులకు పంపిణీ చేయనుందని అన్నారు.వరి,కంది, మొక్కజొన్న,పెసర, మినుము, ఆముదం, చిరుధాన్యాల పంటలకు సంబంధించిన సుమారు 8,500 క్వింటాళ్లు సిద్ధంగా ఉంచనున్నారని వెల్లడించారు.ఈ సందర్భంగా రైతులు పరిమిత వనరులతో, పరిమితంగా పంపిణీకి సిద్ధంగా ఉన్న నాణ్యమైన విత్తనాలను, ఈ విత్తన వారోత్సవాలలో భాగంగా సంబంధిత కేంద్రాలనుండి జూన్ 3వ తేదీ నుండి కొనుగోలు చేసుకోవచ్చని వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉపకులపతి డాక్టర్ అల్దాస్ జానయ్య రైతులను కోరారు.

# పేదలకు ఉపాధి హామీని దూరం చేస్తున్న కేంద్రం

- ఉపాధి హామీ చట్టం రక్షణ కోసం 30న కలెక్టరేట్ ముందు ధర్నా
- వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు



**కారేపల్లి, మే 23 (నిఘా న్యూస్):** వామపక్షాల బలం, ఒత్తిడితో యూపీఏ-1 ప్రభుత్వం తీసుకువచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండెబోయిన నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం మాణిక్యారంలో ఉపాధి పనులను వ్యకాస బృందం పరిశీలించి కూలీలతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీలను ఉద్దేశించి కొండెబోయిన నాగేశ్వరావు మాట్లాడుతూ ఈజీఎస్ పథకానికి ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం బడ్జెట్లో నిధులు తగ్గించి, పేదలకు ఉపాధిని దూరం చేస్తుందన్నారు. ఉపాధి పథకంలో కొలతల విధానం, రెండు పూటల పని, పని ప్రదేశంలో ఫోటో దించటం వంటి కొత్త నిబంధనలతో పనులపట్ల పేదలకు ఆసక్తి సన్నగులుతుంది అన్నారు. గుట్టలపై పనిచేస్తున్న క్రమంలో రోజు కూలి రూ.70-80 మాత్రమే పడుతుందని, అవి కూడా వారం వారం చెల్లించుటలేదన్నారు. పేదలకు 200 రోజుల పని దినాలు కల్పించి, రోజు కూలి కొలతలతో సంబంధం లేకుండా రూ.600 ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, మేట్లకు పారితోషికం, పని ప్రదేశాల్లో మంచినీరు, టెంట్లు, మెడికల్ కిట్లు, పారా గడ్డపలుగు, తట్టల, సౌకర్యం కల్పించకుండా కూలీల పట్ల వివక్షత కొనసాగుతుందని వారు. పని ప్రదేశానికి ఆటోచార్జీలు చెల్లించాలని చట్టం చెప్తున్నా ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లకు వేతనాలు పెంచి, ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ పక్క ఇండ్లు అర్హులైన అందరికీ ఇవ్వాలన్నారు. పేదల డిమాండ్లపై ఈ నెల 30న ఖమ్మం కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నా జయప్రదం చేయాలని కోరారు. ధర్నాకు సంబంధించి గ్రామాలలో కరపత్రాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యడ్లపల్లి సైదులు, దేగటి గోపాల్, పోతర్ల నాగేశ్వరరావు, వడ్డారి వీరబాబు, గోసుల పుల్లమ్మ, అనసూరి సరస్వతి, కుర్ర లక్ష్మి, రాజు, మౌనిక, రమ్య, సాయమ్మ, సునీత తదితరులు పాల్గొన్నారు.

## రక్త సంబంధిత వ్యాధుల నివారణకు ప్రినేటల్ డయాగ్నోసిస్

### తలసేమియా, సికిల్ సెల్ నివారణకు టీఎస్ సీఎస్, ఫెర్నాండెజ్ హాస్పిటల్ ఒప్పందం



**హైదరాబాద్ మే 23 (నిఘా న్యూస్)** హైదరాబాద్లోని తలసేమియా, సికిల్ సెల్ సొసైటీ(టీఎస్ సీఎస్)కి చెందిన కమలా హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్ జన్యుపరమైన రక్త సంబంధిత వ్యాధుల నివారణకు ముందడుగు వేసిందని టీఎస్ సీఎస్ అధ్యక్షుడు డాక్టర్ చంద్రకాంత్ అగర్వాల్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ తలసేమియా లేదా సికిల్ సెల్ క్యారియర్లుగా గుర్తించబడిన దంపతులకు ప్రినేటల్ డయాగ్నోసిస్ (పిఎన్ డీ) పరీక్షలను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ ముందడుగు సమాజంలో తలసేమియా మేజర్, సికిల్ సెల్ ఎనీమియాతో బాధపడుతున్న పిల్లల జననాన్ని తగ్గించే లక్ష్యంతో చేపట్టిన సమగ్ర నివారణ కార్యక్రమంలో ఒక ముఖ్యమైన భాగం అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా జన్యుపరమైన రక్త సంబంధిత వ్యాధుల నివారణకు పునాది పడుతుందన్నారు. కొత్తగా ఏర్పాటు చేసిన 'ప్రినేటల్ డయాగ్నోస్టిక్ సెంటర్' సెంటర్ ఫర్ డిఎన్ఏ ఫింగర్ ప్రింటింగ్ అండ్ డయాగ్నోస్టిక్స్(సీడీఎఫ్ డీ) కలిసి పనిచేయడం ద్వారా 2035 నాటికి తలసేమియా లేని జననాలను సాధించడమే టీఎస్ సీఎస్ అంతిమ లక్ష్యం అన్నారు. చీఫ్ మెడికల్ రీసెర్చ్ ఆఫీసర్, సెక్రటరీ డాక్టర్ సుమన్ జైన్, వైద్య అధికారి డాక్టర్ కె.సరోజ, టీఎస్ సీఎస్ పరిశోధన శాస్త్రవేత్త డాక్టర్ జి.పద్మ, ఫెర్నాండెజ్ హాస్పిటల్ ప్రసూతి వైద్యురాలు డాక్టర్ గీత కోలార్ పాల్గొన్నారు

## బీసీ చైర్మన్ సుగుణమ్మకు అభిమానుల సన్మానం



**తిరుపతి, మే 23(నిఘా న్యూస్):** తిరుపతి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ తిరుపతి మాజీ శాసనసభ్యురాలు మన్నూరు సుగుణమ్మకు ఏపిజి బిసి చైర్మన్గా పదవి పొందిన సందర్భంగా ఎస్పై సుమతి సింగాలగుంట టిడిపి మహిళా నాయకురాలు రేవతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాయకులను కార్యకర్తలను స్థానిక ప్రజలను అధికారంలో లేకున్నా అందరితో మమేకమై పలు సమస్యల పట్ల గుంత ప్రభుత్వంతో పోరాడి స్థానిక ప్రజల ఆదరభిమానాలను దక్కించుకుందని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆమె శ్రమను గుర్తించి నేడు ఆమెకు ఏ పి జి, బిసి చైర్మన్ గా పదవి ఇచ్చినందుకు ముఖ్యమంత్రికి మంత్రి లోకేష్ బాబుకు కృతజ్ఞతలు తెలుపుతూ సుగుణమ్మ సేవలను కొనియాడారు.

## రేపటి నుండి గ్రామ పాలన అధికారి పరీక్షలు

### పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి : జిల్లా కలెక్టర్ గౌతం




**శామీర్పేట, మే 23 (నిఘా న్యూస్):** గ్రామ పాలన అధికారి పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కూకట్ పల్లిలో గల మహిళా డిగ్రీ కాలేజీలో ఈనెల 25 న గ్రామ పాలన అధికారి పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని 52 మంది అర్హులైన ఆప్షన్ ఇచ్చిన విఆర్ఓలు ఈ పరీక్షకు హాజరవుతున్నట్లు, పరీక్ష ఉదయం 10:30 నుండి 1:30 వరకు జరుగుతుందని కలెక్టరు వివరించారు. పరీక్ష కేంద్రంలోనికి ఉదయం 9.30 గంటల నుండి 10.00 గంటల వరకు మాత్రమే అనుమతిస్తారని ఇట్టి విషయాన్ని అభ్యర్థులు గమనించి, అరగంట ముందే పరీక్షా కేంద్రానికి చెరుకోవాలని ఆయన పేర్కొన్నారు. అభ్యర్థులకు ఏవైనా సందేహాలు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 733720990 ఫోన్ నెంబర్లో సంప్రదించగలరని కలెక్టర్ సూచించారు.



తెలంగాణ ఎస్సి జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు మల్లేపల్లి శివ, దంతం రాజేశ్ శుక్రవారం తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఉపాధ్యక్షుడు ఈటికాల పురుషోత్తంను కలిసారు. ఇంజినీరింగ్ కళాశాలలు ప్రభుత్వ నోటిఫికేషన్ లేకుండానే బి క్యాటగిరీ అడ్మిషన్లు చేపడుతూ, విద్యార్థులపై భారీ డొనేషన్లు భారం మోపుతున్నాయని పేర్కొంటూ వినతిపత్రం సమర్పించారు. ఈ అక్రమాలపై వెంటనే దర్యాప్తు జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల హక్కులను కాపాడాలని వారు విజ్ఞప్తి చేశారు.

– హైదరాబాద్, మే 23 (నిఘా న్యూస్):

## స్వాతంత్ర సమరయోధురాలు మాణిక్యం సంతాప సభలో



**మధిర మే 23(నిఘా న్యూస్):** సమరయోధుల త్యాగ ఫలితమే ప్రస్తుతం మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యం అని దెందుకూరు సొసైటీ చైర్మన్ కోట వెంకటకృష్ణ పేర్కొన్నారు.మండల పరిధి దెందుకూరు గ్రామానికి చెందిన స్వతంత్ర సమరయోధురాలు పగిడిపల్లి మాణిక్యం ఇటీవల మృతి చెందగా శుక్రవారం ఆమె స్వగృహంలో సంతాప సభ జరిగింది. ఈ సభలో పాల్గొన్న వెంకటకృష్ణ ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,బ్రిటీష్ కర్కశుల కాళ్ల కింద నలిగిపోవాల్సిన పరిస్థితి నుంచి జాతికి విముక్తి కల్పించిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగనిరతి మరువలేనిది అని అన్నారు.వివిధ ప్రాంతాలలో జరిగిన స్వతంత్ర పోరాట ప్రజా ఉద్యమాలలో పగిడిపల్లి మాణిక్యం కుటుంబం పాత్ర ఉందన్నారు. మాణిక్యం మరణించిన ప్రజా హృదయాల్లో స్థిర స్థాయిగా నిలిచి ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు, పగిడిపల్లి డేవిడ్, ఊట్ల రాంబాబు,కర్నాటి రామారావు, నిడమానూరు వంశీ కృష్ణ, పగిడిపల్లి బాబు, మాణిక్యం కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శిగా పరుచూరి రాము

**మధిర, మే 23(నిఘా న్యూస్):** మండల పరిధి మల్లవరం గ్రామంలో సిపిఐ గ్రామ మహాసభ జరిగింది.ఈ మహాసభలో నూతన కార్యవర్గాన్ని సిపిఐ జిల్లా నాయకులు ఎంఏ రహీం ప్రవేశపెట్టారు. మల్లవరం సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శిగా పరుచూరి రాము ఎన్నిక కాగా సహాయ కార్యదర్శులుగా గరిడేపల్లి వెంకటేశ్వరరావు,దాసరి ప్రకాష్ రావులను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన గ్రామ శాఖ కార్యదర్శి పరుచూరి రాము మాట్లాడుతూ, నా ఎన్నికకు సహకరించిన సిపిఐ మధిర మండల నాయకత్వానికి ఖమ్మం జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ మల్లారంలో పార్టీ విస్తరణకు కృషి చేస్తానన్నారు. స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా నాయకుల్ని కార్యకర్తలు కలుపుకొని పనిచేస్తానన్నారు.

## కొండపాక తహసీల్దార్‌గా శ్యామ్ కుమార్



**సిద్దిపేట, మే 23 (నిఘా న్యూస్):** సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గ కొండపాక మండల నూతన తాసిల్దారుగా వై శ్యామ్ కుమార్ సిద్దిపేట జిల్లా కలెక్టరెట్ కార్యాలయం నుండి బదిలీపై శుక్రవారం వచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ప్రజా ప్రతినిధులకు ఎల్లవేళల్లో అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని తెలిపారు. ఇంతకుముందు ఇక్కడ తహసీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన దిలీఫ్ నాయక్ చేర్యాల తహసీల్దార్ కార్యాలయానికి బదిలీపై వెళ్లారు.

## పదో తరగతి టాపర్స్‌కు రిలయన్స్ ట్రెండ్స్ సత్కారం



**అశ్వరావుపేట, మే 23 (నిఘా న్యూస్):** అశ్వరావుపేట పట్టణంలోని సూర్య పబ్లిక్ స్కూల్ జవహర్ విద్యాలయంకు చెందిన విద్యార్థులు 10వ తరగతిలో అధిక మార్కులు సాధించిన విద్యార్థులను రిలయన్స్ ట్రెండ్స్ అశ్వారావుపేట సిబ్బంది శుక్రవారం వారి కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. సూర్య పబ్లిక్ స్కూల్ సిద్ధాంతపు సాత్విక్,తోట సోమనాథ్, సాయికుమార్, సోమిశెట్టి లక్ష్మీ హన్సిక అనే విద్యార్థులు స్కూల్ టాపర్స్ గా నిలిచారు. జవహర్ విద్యాలయం పాలవంచ సాయి సంతోష్,కొల్లి వర్షిణి,చెట్లూరి శాంతి అనే విద్యార్థులు లు టాపర్స్ గా నిలిచారు. అశ్వారావుపేట ట్రెండ్స్ బ్రాంచ్ మేనేజర్ రాజు ఈ విద్యార్థులను మెడల్, ప్రశంసా పత్రములతో సత్కరించి ట్రెండ్స్ గిఫ్ట్ కార్డును గిఫ్ట్ కూపన్లను అందించారు. ఉన్నత చదువులలో రాణించాలని ఆకాంక్షించారు. వివిధ పాఠశాలల్లో టాపర్స్ గా నిలిచిన విద్యార్థులను తమ సంస్థ ప్రశంసిస్తున్నట్లు మేనేజర్ రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు,ట్రెండ్స్ సిబ్బంది అరవింద్, శిరీష,భవాని,భాగ్య రాజు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన యువత అన్ని రంగాల్లో ముందుండాలి : జిల్లా ఎస్పీ




**దమ్మపేట, మే 23 (నిఘా న్యూస్):** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు జిల్లాలోని గిరిజన ప్రాంతాలు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసీ ప్రజలకు,మైదాన ప్రాంతాల్లోని వలస గిరిజన యువతకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వివిధ రకాల కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుంది. ఇందులో భాగంగానే శుక్రవారం దమ్మపేట పోలీసుల ఆధ్వర్యంలో దమ్మపేట మండలంలోని కొండ రెడ్ల గ్రామమైన పూసుకుంటలో ఉండే 12 మంది యువకులకు దమ్మపేట పోలీసుల ఆధ్వర్యంలో డ్రైవింగ్ లైసెన్సులను ఇప్పించడం జరిగినది.

శుక్రవారం ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ రోహిత్ రాజు వారికి లైసెన్స్ కాపీలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో,ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే యువతకు పోలీస్ శాఖ అన్ని రకాలుగా అండగా ఉంటుందని తెలిపారు.వారికి క్రీడా పోటీలు నిర్వహించడం, ఉద్యోగాలు సాధించేలా వారిని ప్రోత్సహించి కోచింగ్ ఇప్పించడం వంటి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఎంతోమంది ఏజెన్సీ ప్రాంత యువత మద్యానికి బానిసలై వాహనాలను నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు గురై తమ ప్రాణాలను పోగొట్టుకుంటున్నారని అన్నారు.

కనీసం డ్రైవింగ్ లైసెన్సులు కూడా లేకుండా పోలీసుల వాహన తనిఖీలలో పట్టుబడుతున్నారని అన్నారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని ఏజెన్సీ ప్రాంతాలలో నివసించే యువతకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డ్రైవింగ్ లైసెన్స్‌లను ఇప్పించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం పూసుకుంట గ్రామ యువతను వారి గ్రామ సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం



**అంబర్‌పేట, మే 23(నిఘా న్యూస్):** అంబర్ పేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం శుక్రవారం జరిగింది. మాజీ పిసిసి అధ్యక్షుడు వి.హనుమంతరావు, ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షుడు, అంబర్‌పేట నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ రోహిన్ రెడ్డిలా ఆధ్వర్యంలోఈ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఖైరతాబాద్ జిల్లా పార్టీ పరిశీలకులు వినోద్ కుమార్, సౌజన్యలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. రాబోయే స్థానిక ఎన్నికలను పురస్కరించుకొని నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేసే దిశగా కార్యచరణను రూపొందించడానికి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వి. హనుమంతరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని బూత్ స్థాయి నుంచి బలోపేతం చేసే దిశగా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. రోహిన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నసంక్షేమ పథకాలను కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పుల్లా నారాయణస్వామి, ఖైరతాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శంభుల ఉషశ్రీ శ్రీకాంత్ గౌడ్, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మోతరోహిత్ ముదిరాజ్, మాజీ కార్పొరేటర్లు దిడ్డి రాంబాబు, గరిగంటి రమేష్, పులి జగన్, టిపిసిసి కార్యదర్శి శంభుల శ్రీకాంత్ గౌడ్, కోటం అనిల్ కుమార్, సి.సుధాకర్, గడ్డం శ్రీధర్ గౌడ్, చేగురి రఘుబాబు,రవి, ఫరీద్, రాజ్ కిరణ్,శ్యామ్ మైనార్టీ నాయకులు అడ్వకేట్ షౌకత్ అలీ, జమీర్, షేక్ సమద్, సాజిద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**షాద్‌నగర్, మే 23(నిఘా న్యూస్):** స్నేహమేరా జీవితం స్నేహమేరా శాశ్వతం, స్నేహం అనే పదంలో ఎంతో ప్రేమ, ఆప్యాయత, కలగలుస్తే దానికి నిదర్శనం స్నేహం. ఏ విషయాలు అయినా మనసు విప్పి మాట్లాడేది ఒక్క స్నేహితుడితోనే, మంచి చెడు ఏదైనా సరే పంచుకునేది ఒక్క స్నేహితుడితోనే అలాంటి స్నేహితులు 34 సంవత్సరాల తరువాత కలిస్తే అది ఒక పండుగే.ఈ సందర్భంగా షాద్ నగర్ ఇదులపల్లిలో గల కోకో ప్లమ్స్ రిసార్ట్స్‌లో ప్రభుత్వ పాఠశాల ఫరూక్ నగర్ షాద్ నగర్ లో 1990-91 బ్యాచ్ విద్యార్థులు 34సంవత్సరాల తరువాత మళ్ళీ కలుసుకుని ఆనాటి స్మృతుల్ని నెమరువేసుకున్నారు. అందరు విద్యార్థులు కలసి ఒక్కొక్కరూ పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా చిన్ననాటి స్మృతులను నెమరేసుకొని ఆటపాటలతో అలరించారు. ఈ ఆత్మీయ సమ్మేళనం లో పలబట్ల ఆనంద్, ముబారక్ అలీ ఖాన్, కూచురి ప్రవీణ్, గార్లపాటి శ్రీనివాస్, మంకల్ రాజు, చిన్న, మంగులాల్, సరాపు వెంకటేష్, వెంకట్ రెడ్డి సుధీర్ రెడ్డి, ఖాజాపాషా, బిక్షపతి, తుప్పుడు నర్సయ్య, రఫీ, అజ్జు, గన్ను, ముబీన్ ఖాన్ మిగతా మిత్రబృందం పాల్గొన్నారు.

"మనం సైతం దేశం కోసం" కార్యక్రమంలో భాగంగా, ఆపరేషన్స్ సింధూర్ ఘనవిజయం ,సాధించినందున, మన భారతీయ సోల్జర్స్ అందరికీ, అమరవీరులందరికీ ధన్యవాదాలు తెలుపుతూ, "సెల్యూట్ టు సోల్జర్" తిరంగా ర్యాలీని నిర్వహించారు. మాజీ డిస్టిక్ ప్రెసిడెంట్ గౌతమ్ రావు ఆధ్వర్యంలో నల్లకుంట డివిజన్, ఫీవర్ హాస్పిటల్ చౌరస్తా నుండి బర్కత్ పుర చమన్ వరకు ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కావ్య కిషన్ రెడ్డి,ఓబీసీ మోర్చా అధ్యక్షుడు ఆనంద్ గౌడ్,డిస్టిక్ ప్రెసిడెంట్ దీపక్ రెడ్డి నల్లకుంట డివిజన్ కార్పొరేటర్ అమృత, కాచిగూడ కార్పొరేటర్ ఉమా రమేష్ యాదవ్, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

– అంబర్‌పేట, మే 22( నిఘా న్యూస్):




# నిర్మాణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని, మేయర్ సుధారాణి

**వరంగల్, మే 23 (నిఘా న్యూస్):** పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం తొమ్మిదవ వార్డు 4వ వార్డు సుధా నగర్,లోటస్ కాలనీ, యాదవ నగర్ లలో అంతర్గత రోడ్ల నిర్మాణం, సైడ్ డ్రైన్ ల నిర్మాణం కోసం రూ.50లక్షలతో శంకుస్థాపనలు చేసిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మేయర్ సుధారాణి వర్షాకాలం ప్రారంభం దృష్ట్యా నగరంలో ఏ బి సి కేటగిరీలుగా ప్రాంతాలను ఎంపిక చేసిన అత్యవసర కాలనీలకు త్వరగతిన పనులను పూర్తే చేసే పనిలో భాగంగానే శంకుస్థాపనలు చేపడుతున్నామని ఎమ్మెల్యే నాయిని అన్నారు. కొబ్బరి కాయ కొట్టిన అనతికాలంలోనే పనులను పూర్తి చేస్తున్నామని,వర్షపు నీరు ఆగకుండా చూడాలనేది మా బాధ్యత అని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోనే అధిక నిధులను మంజూరు చేసి అభివృద్ధి కార్యక్రమాలలో అండగా నిలిచిన సందర్భంగా జిల్లా నియోజకవర్గ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. శరవేగంగా జరుగుతున్న అభివృద్ధి పనులలో భాగస్వామ్యం అవుతున్న పార్లమెంట్ సభ్యులు కడియం కావ్య,నగర మేయర్ గుండు సుధారాణి, కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. రానున్న రోజుల్లో నియోజకవర్గం అభివృద్ధికి మరింత కృషి చేస్తామని ప్రజల సహకారం ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మార్వోకు సన్మానం



**ఆలేరు, మే 23 (నిఘా న్యూస్):** ఆలేరు పట్టణ కేంద్రంలోని నూతన తాసిల్దారుగా, బాధ్యతలు స్వీకరించిన ఆంజనేయులు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దూసరి మురళీధర్ గౌడ్ కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా రెవెన్యూ సమస్యలను పరిశీలించాలని తాసిల్దార్ ఆంజనేయులు కోరారు.

## కోటి రూపాయల ఎండు గంజాయి పట్టుకున్న పోలీసులు





**వరంగల్, మే 23 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలోని ఉర్సు గుట్ట ప్రాంతంలో పట్టుబడిన గంజాయి స్మగ్లర్స్. స్మగ్లర్ నుంచి 1,05,38,000 రూపాయల విలువగల 210 కిలోల 760 గ్రాముల గంజాయిని స్వాధీన పరుచుకున్న పోలీసులు. వరంగల్ ములుగు రోడ్డు ప్రాంతంలోని నార్కోటిక్స్ పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశాన్ని నిర్వహించి కేసు వివరాలు వెల్లడించిన నార్కోటెక్ డి ఎస్ పి సైదులు. మీడియా సమావేశం లో నిందితులను ప్రవేశపెడుతుండగా తప్పించుకోవడానికి యత్నించిన నిందితులు. పోలీసులు తన చేత బలవంతంగా నేరాన్ని ఒప్పిస్తున్నారంటూ అదుపులో ఉన్న నిందితుడు పరారీకి యత్నం. అప్రమత్తంగా వ్యవహరించి నిందితులను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ లోపలికి తీసుకువెళ్లిన పోలీసులు. అదుపులో ఉన్న నిందితులు గుగులోతు భాస్కర్ స్వామి, తిరుపతి కేతావత్ రాము నాయక్, మోగ్య ఇంజాపూర్ కనుమ కోర్ర వినోద కుమార్, మంగ్య విరోధుల, శ్రీను దేముడు వీరితోపాటు ముగ్గురు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

## వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే నరేందర్



**వరంగల్, మే 23 (నిఘా న్యూస్):** మడికొండలోని సత్య సాయి ఫంక్షన్ హాల్‌లో కంది రవీందర్ రెడ్డి కుమారుని వివాహ మహోత్సవానికి ఉర్సు గుట్ట సమీపంలోని సిటీ ప్యాలెస్ ఫంక్షన్ హాల్లో మైదం ఇంద్ర కుమార్తె వివాహ మహోత్సవానికి మరియు ఆటోనగర్ లోని లక్ష్మీ గార్డెన్స్ లో జన్ను కృప కుమార్తె వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరుల వివాహ జీవితం సంతోషకరంగా, శాంతిమయంగా, ప్రేమతో గడపాలని ఆశీర్వదించిన వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు నన్నాపునేని నరేందర్. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు స్థానికలు,యువజన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ జెండా ఆవిష్కరణ




**బాలాపూర్, మే 23 (నిఘా న్యూస్):** తెలంగాణ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ హెచ్ -82 నూతన జెండాను రాష్ట్ర నాయకులు షౌకత్ పాషా, సాయిలు ముఖ్య అతిథులుగా హాజరై ఆవిష్కరించారు. శుక్రవారం సరూర్ నగర్ సర్కిల్ పరిధిలో గల చంపాపేట్, సరూర్ నగర్, ఇబ్రహీంపట్నం డివిజన్ల కు చెందిన మూడు సర్కిల పరిధిలో నూతన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు వచ్చి, స్థానిక ఎంప్లాయిస్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ సరూర్ నగర్ సర్కిల్ పరిధిలోని చంపపేట్, సరూర్నగర్, ఇబ్రహీంపట్నం డివిజన్ పరిధిలో నూతన జెండా ఆవిష్కరణ చేసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. కార్మికులు ఐక్యతతోనే తమ హక్కులను సాధించుకుంటారని అన్నారు. మా యూనియన్ ఉద్యోగులకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ వారి సమస్యలపై రాజీ లేని పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపేందర్, శ్రీకాంత్ రెడ్డి, కంపెనీ నాయకులు బాల్ రెడ్డి, కావలి వెంకటేష్, పెద్దయ్య, సర్కిల్ నాయకులు శివారెడ్డి, రాజు, ఫయాజ్, డివిజన్ నాయకులు శ్రవణ్ కుమార్, సుధన్ రెడ్డి, ఉదయ్, కిరణ్, హరీష్ రెడ్డి, మహేందర్ రావు, రాజు, ప్రవీణ్, సర్కిల్ కార్యవర్గం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



బిజెపి సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్, ఇస్మాయిల్ ఖాన్ గూడ వాస్తవ్యులు అచ్చిని నరసింహ కన్నుమూశారు. ఈ సందర్భంగా వారి పార్థివ దేహానికి మేడ్చల్ మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ నివాళు అర్పించారు.


– ఘట్కేసర్, మే 23 (నిఘా న్యూస్):



మెదక్ జిల్లా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల ఇన్చార్జ్ ఎంపీడీవో విఠల్ రెడ్డి 15వేల లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు.

– శంకరంపేట్, మే 23 (నిఘా న్యూస్):

## విశాఖలో తొలి కరోనా కేసు నమోదు



విశాఖపట్నం, మే 23 (నిఘా న్యూస్): రాష్ట్రంలో మరోసారి కరోనా కేసులు ఆందోళన కలిగిస్తున్నాయి. తాజాగా విశాఖపట్నం కి చెందిన చెందిన ఓ మహిళకు కరోనా నిర్ధారణ అయింది. మద్దెల పాలెంకు చెందిన ఓ మహిళ రెండు రోజులుగా జ్వరం దగ్గు జలుబు లక్షణాలతో బాధపడుతూ ఆసుపత్రికి వెళ్ళగా అనుమానం వచ్చిన వైద్యులు ఆమెకు ఆర్టిపిసిఆర్ టెస్ట్ చేశారు. అందులో ఆమెకు పాజిటివ్ వచ్చింది దీంతో ఆమెను హోం క్వారం టైన్ లో ఉంచారు. ఆమె భర్తకు పిల్లలకు కూడా పరీక్షలు చేయగా వారికి నెగటివ్ వచ్చినట్లు తెలిపారు.

## చిట్వేలిలో ఉత్సాహంగా యోగాంధ్ర శిక్షణ



**చిట్వేలి, మే 23 (నిఘా న్యూస్):** చిట్వేలిమండల పరిషత్ అభివృద్ధి అధికారి కే మోహన్ ఆధ్వర్యంలో జరుగుతున్న యోగ ఆంధ్ర శిక్షణ కార్యక్రమాలు ఉత్సాహంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం జరిగిన యోగ ఆంధ్ర శిక్షణ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలకు శిక్షణ ఇచ్చినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా యోగా ట్రైనర్ అయిన ఎన్సిసి అధికారి పసుపుల రాజశేఖర్ మాట్లాడుతూ యోగా సాధన ద్వారా ఏకాగ్రతను పెంచి, అలసట ఆందోళన ఒత్తిడలను తగ్గిస్తాయని, శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండి, ఆరోగ్యంగా జీవించడానికి కార్యక్రమంలో వివిధ రకాల యోగ ఆసనాలను పాల్గొన్న వారికి సాధన చేయించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిసి, సిడిపిఓ ఈ. నిర్మల జ్యోతి, సూపర్వైజర్లు జి.సురేఖ రాణి, ఆర్. వసుంధరమ్మ, పి.బి. విశాలాక్షి, అంగన్వాడి టీచర్లు ఆశ వర్కర్లు ఏఎన్ఎంలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సీలింగ్ భూముల్లో...

# 460 రిజిస్ట్రేషన్‌ల రద్దుకు ఆదేశాలు

- 20ఎకరాల సీలింగ్ ల్యాండ్‌లో వెంచర్
- 30 ఏళ్లుగా కొనసాగుతున్న రిజిస్ట్రేషన్లు
- కలెక్టర్,ఆర్డీవో హెచ్చరించినా మారని రిజిస్ట్రేషన్ల శాఖ తీరు
- లోకాయుక్త ఆదేశాలతో కదలిక
- చేతులు మారిన వందల కోట్లు

**కరీంనగర్, మే 23 (నిఘా న్యూస్):** కరీంనగర్ జిల్లాలో డాక్యుమెంట్ల రద్దు చర్చనీయాంశంగా మారింది. లోకాయుక్త స్పందించడంతో కలెక్టర్ ఆదేశాలు జారీ చేయడంతో ఈ విషయం బయటకు వచ్చింది. ఒకటి కాదు, రెండు కాదు ఏకంగా 460 పట్టాలు కలెక్టర్ ఆదేశాలతో రద్దుకానున్నాయి. కరీంనగర్ జిల్లా కొత్తపల్లిలోని 20ఎకరాల సీలింగ్ భూముల్లో ఇంతవరకూ జరిగిన రిజిస్ట్రేషన్లను రద్దు చేయాలన్న లోకాయుక్త ఆదేశాలను కలెక్టర్ పమేలా సత్పతి అమలు చేశారు. వివాదాస్పద భూముల్లో లాంటి రిజిస్ట్రేషన్లు ఉండరాదన్న లోకాయుక్త ఆదేశాల మేరకు త్వరలోనే జిల్లా రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖల అధికారులు పూర్తిస్థాయిలో అమలు చేయ న్నారు. దీంతో రూ.వందల కోట్ల మేర ఇప్పటికే పలువురు చేతులు మారిన ఈ భూములు త్వరలో ప్రభుత్వ పరం కానున్నాయి. ఇప్పటికే అనేక అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న రిజిస్ట్రేషన్ల శాఖకు చెరపలేని మరకే కానుంది. రిజిస్ట్రేషన్ల శాఖ కార్యాలయానికి ఆ స్థలంలో భూములు కొన్న అమాయకులు రోడ్డునపడే దుస్థితికి తీసుకువచ్చింది.

### ఇలా జరిగింది...

కొత్తపల్లి రెవెన్యూ పరిధిలో 175,197,198 సర్వే నంబర్లలో దాదాపు 20 ఎకరాల భూమిని ల్యాండ్ సిలింగ్ యాక్ట్ కింద ప్రభుత్వం గతంలో స్వాధీనం చేసుకుంది. 1995లో ఈ భూములు దుర్వినియోగం అవుతున్నాయని. విచారణ జరపాలని అప్పటి హైకోర్టు జిల్లా కలెక్టర్ ఆదేశించింది. విచారణ చేసిన కలెక్టర్ ఆ భూములు సీలింగ్ పరిధిలో ఉన్నాయని, వాటిపై ఎలాంటి లావాదేవీలు చేయరాదని ఆదేశించారు. కలెక్టర్ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ పలువురు హైకోర్టును ఆశ్రయించారు. మరోవైపు ఈ భూముల్లో అక్రమ లావాదేవీలు మాత్రం ఆగలేదు. అప్పట్లో దివంగత లోక్ సత్తా శ్రీనివాస్ ఈ భూముల పరిరక్షణకు పోరాటం చేశారు. అక్రమ రిజిస్ట్రేషన్లను వ్యతిరేకిస్తూ లోక్ను తాను ఆశ్రయించారు. దీనిపై స్పందించిన లోక్ సత్తా సర్వే నంబర్లు 175,197, 198లో జరిగిన లావాదేవీలు సమర్పించాలని రెవెన్యూశాఖను ఆదేశించింది. దీంతో ఆ వివరాలను రెవెన్యూ అధికారులు సమర్పించారు. అంతే



కాకుండా ఆ భూముల్లో ఎలాంటి రిజిస్ట్రేషన్లు చేపట్టవద్దని రెవెన్యూ శాఖ అధికారులు రిజిస్ట్రేషన్ల శాఖను 1998 నుంచి 2023 వరకు మొత్తం ఎనిమిది సార్లు ఆదేశించినట్లు సమా చారం. అయితే, కరోనా సమయంలో ఈ వ్యవ హారంపై పోరాటం చేస్తున్న లోకసత్తా శ్రీనివాస్ మరణించ డంతో కేసు నీరుగారిందనుకున్న పలువురు ఆ భూముల్లో తిరిగి రిజిస్ట్రేషన్లను పున ప్రారంభిం చారు. రెవెన్యూశాఖ ఆదేశాలను ధిక్క రిస్తూ కొందరు అవినీతి అధికారులు రిజిస్ట్రేషన్లు చేయడం ఆరంభించారు.

### డాక్యుమెంట్లు రద్దు చేస్తాం

కొత్తపల్లి మండలంలో ల్యాండ్ సీలింగ్ లో ఉన్న భూములకు సంబంధించి అక్రమ రిజి స్ట్రేషన్లు రద్దు చేయాలని రెండురోజుల క్రితం కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. దాదాపు 460కి పైగా రిజిస్ట్రేషన్లు జరిగాయి. అధికారుల సూచనలు పాటించి రెవెన్యూ అధికారు లకు సమాచారం ఇచ్చి రిజి స్ట్రేషన్లు రద్దు చేస్తాం.

– అఫ్జల్ఖాన్, సబ్ రిజిస్ట్రార్ గంగాధర

## నాలుగు లక్షల లంచంతో దొరికిన

# టౌన్ ప్లానింగ్ ఏసిపి

### సికింద్రాబాద్ జీహెచ్ఎంసి కార్యాలయంలో ఏసిబి దాడులు



**సికింద్రాబాద్, 23 మే (నిఘా న్యూస్):** సికింద్రాబాద్ జోనల్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు దాడులు చేశారు.టౌన్ ప్లానింగ్ విభాగంలో ఏసీపీ గా విధులు నిర్వహిస్తున్న విఠల్ రావు పై ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. వెంకట్ రావు అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏ,సీ,బీ అధికారులు చర్యలకు పాల్పడ్డారు. సికింద్రాబాద్ కు చెందిన వెంకట్ రావు భవన నిర్మాణ అనుమతులు ఆక్యుపెన్సి సర్టిఫికెట్ నిమిత్తం జోనల్ టౌన్ ప్లానింగ్ అధికారులను ఆశ్రయించగా 8లక్షల రూపాయల లంచం డిమాండ్ చేశారు.రెండు భవన నిర్మాణాల అనుమతుల కోసం ఎనిమిది లక్షలు డిమాండ్ చేసిన విఠల్ రావు నాలుగు లక్షల రూపాయలను సఫిల్ గూడ వద్ద ప్రభుత్వ వాహనంలోనే తీసుకున్నట్లు ఏ,సీ,బీ అధికారి శ్రీధర్ తెలిపారు. మేడిపల్లిలోని ఆయన నివాసంతో పాటు నాచారంలోని ప్రైవేట్ కార్యాలయంలో నగదు కోసం సోదాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. 4 లక్షల కోసం ఏసిపి విఠల్ రావు వెంకటరావుపై ఒత్తిడి తీసుకువచ్చాడు. నాలుగు లక్షలు ఇవ్వక పోవడంతో టౌన్ ప్లానింగ్ అధికారి విటల్ రావు భవన నిర్మాణ అనుమతుల ఫైళ్లను తిరస్కరించినట్లు పేర్కొన్నారు. దీంతో బాధితుడు వెంకట్ రావు ఏసీబీ అధికారులను సంప్రదించి ఫిర్యాదు చేశాడు.రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు సికింద్రాబాద్ జోనల్ కార్యాలయంలో విఠల్ రావును ప్రశ్నించారు. 8 లక్షల రూపాయలు డిమాండ్ చేసి నాలుగు లక్షలు తీసుకున్నట్లు నిర్ధారణ అయిందని ఏసీబీ అధికారి శ్రీధర్ స్పష్టం చేశారు.అనంతరం దీనివెనుక ఎవరి హస్తం ఉందో త్వరలో తేల్చుతామన్నారు. ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులు లంచం అడిగితే తమను సంప్రదించాలని ఆయన సూచించారు.

## తిరుమల వేంకటేశ్వ రుని దిశానిర్దేశనం

# రెండో సంపుటి ఆవిష్కరణ

### ఆవిష్కరణలో అహోబిల జీయర్ స్వామి,రమణాచారి, సాయిరెడ్డి, సురేఖ, తదితరులు



**హైదరాబాద్, మే 23 (నిఘా న్యూస్):** శ్రీవేంకటేశ్వర మహా మంత్ర పీఠం ఆధ్వర్యంలో శ్రీ అహోబిల జీయర్ స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో మంగళాశాసనములతో 'తిరుమల శ్రీవేంకటేశ్వరుని దిశానిర్దేశనం' స్వామివారి 700 దివ్యలీలలు-రెండో సంపుటి' ఆవిష్కరణ తెలుగు విశ్వ విద్యాలయంలోని ఎన్టీఆర్ కళామందిరంలో నిర్వహించారు. సంపుటిని ఆవిష్కరించిన శ్రీ అహోబిల జీయర్ స్వామిజీ ప్రసంగిస్తూ భగవత్ భక్తిగలవారంతా పూజనీయులే, దానికి కులంతో సంబంధం లేదని మన శాస్త్రం చెప్పిందన్నారు. తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు, తితిదే పూర్వ కార్యనిర్వాహణాధికారి డా.కె.వి. రమణాచారి మాట్లాడుతూ గోవింద దాసుకు కలలో కనిపించిన శ్రీవేంకటేశ్వరస్వామి స్వప్న వృత్తాంతాలు, వాటినే ఆయన గ్రంథస్తం చేసి మనకు అందించారన్నారు. తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య టి.గౌరీశంకర్ స్వాగతం పలికారు. ఆధ్యాత్మికవేత్త బాలాజీ, శ్రీవేంకటేశ్వర మహా మంత్ర పీఠం నిర్వాహకుడు పుల్లగూర్ల సాయిరెడ్డి, సురేఖ దంపతులున్నారు.

# కాప్రా చెరువు సుందరీకరణను వేగవంతం చేయండి

### కాప్రా చెరువును సందర్శించిన జోనల్ కమిషనర్ హేమంత్, కార్పొరేటర్ స్వర్ణరాజ్



**కాప్రా, మే 23 (నిఘా న్యూస్):** కాప్రా చెరువు అభివృద్ధి పనులను శుక్రవారం ఈస్ట్ జోన్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పటేల్ తో కలిసి స్థానిక కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి పరిశీలించారు. చెరువు సుందరీకరణ, సంరక్షణ, మౌలిక వసతుల అభివృద్ధి పనులను పరిశీలించారు. చెరువులో కలుషిత జలాలు ప్రవేశించకుండా చేపడుతున్న మూడు స్టార్మ్ వాటర్ డ్రెయిన్ పనులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇవి పూర్తయిన తరువాత వర్షపు నీరు మాత్రమే చెరువులోకి చేరుతుందని తెలిపారు.

దీని ద్వారా నీటి నాణ్యత మెరుగుపడడంతో పాటు పర్యావరణ సమతుల్యత కాపాడేందుకు కృషి చేస్తా మన్నారు. చెరువులో ఉన్న నడక మార్గం మరమ్మత్తులు, వీధి దీపాల ఏర్పాటు, ఆకుపచ్చ కార్యక్రమాలను వేగంగా పూర్తి చేయాలని ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ పటేల్, ఇంజినీరింగ్ విభాగాధి కారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన అనుభూతి కలిగేలా, చెరువు పరిసరాలను మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. అలాగే రాబోయే వర్షాకాలంలో నీటి ప్రవాహ సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు, స్ట్రాటజిక్ నాలా డెవలప్మెంట్ ప్రోగ్రామ్ (ఎస్ఎన్ డీపీ) పనులను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో కాప్రా ఎమ్మార్వో సుచరిత, మల్కాజిగిరి, కాప్రా మున్సిపాలిటీ డిప్యూటీ కమిషనర్లు, ఇంజినీరింగ్ విభాగానికి చెందిన ఇఇలు, ఏఈలు, అర్బన్ బయో డైవర్సిటీ మేనేజర్, ఇరిగేషన్ విభాగానికి చెందిన ఏఈ పాల్గొన్నారు.

# కూకట్‌పల్లిలో కోవిడ్ కేసు నమోదు

- ప్రస్తుతం కోవిడ్ లక్షణాల నుండి బయటపడ్డారు
- జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సీ.ఉమా గౌరి



**కూకట్‌పల్లి, మే 23 (నిఘా న్యూస్):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సీ. ఉమా గౌరి ఒక కోవిడ్-19 పాజిటివ్ కేసు నమోదైన విషయాన్ని శుక్రవారం ధృవీకరించారు. ఈ కేసు వ్యక్తి వివేకానంద నగర్, కూకట్‌పల్లిలో నివాసం ఉంటున్న ఒక పల్మనాలజిస్ట్ గా (శ్వాసకోశ డాక్టర్) గుర్తించబడింది. ఆ వ్యక్తి ఐదు రోజుల పాటు కోవిడ్ ఐసోలేషన్ నిబంధనలను పాటించారు. కాంటాక్ట్ ట్రేసింగ్ పూర్తయింది. ఇప్పటి వరకు వాళ్ల కుటుంబ సభ్యులు ఇతరులలో ఎటువంటి లక్షణాలు కనిపించలేదు. ప్రస్తుతం ఆయనకు ఎటువంటి లక్షణాలు లేవు, పూర్తిగా కోలుకున్నారు. ఆయనకు నియంత్రణ చర్యలను కొనసాగించమని సూచించారు. కుటుంబ సభ్యులు సన్నిహితులు వైద్య అధికారుల పర్యవేక్షణలో ఉన్నారు. ఎవరైనా జ్వరం లేదా కోవిడ్ లక్షణాలు కనిపించిన వెంటనే ఆరోగ్య శాఖకు తెలియజేయాలని సూచించారు. డాక్టర్ సీ.ఉమా గౌరి ప్రజలకు భయపడాల్సిన అవసరం లేదని, పరిస్థితి పూర్తిగా నియంత్రణలో ఉందని భరోసా ఇచ్చారు. వైద్యఆరోగ్య, శాఖ సిబ్బంది ఏ పరిస్థితినైనా సమర్థంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కోవిడ్ లక్షణాలు కనిపించిన సందర్భంలో ప్రజలు తమకు సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, బస్తీ దవాఖానాలు లేదా పల్లె దవాఖానాలను సంప్రదించాలని సూచించారు.

## ఎన్ కౌంటర్‌లో కన్నుమూసిన...

# షాద్ నగర్ యువతి విజయలక్ష్మి అలియాస్ భూమిక

### ఉద్యమాలకు ఆకర్షితురాలై వెళ్లి మృత్యువు ఒడిలోకి

**షాద్‌నగర్, మే 23(నిఘా న్యూస్):** ఉన్నత చదువులకు హైదరాబాద్ వెళ్లిన యువతి అక్కడి నుంచే అన్నల ఉద్యమబాట పట్టింది. పన్నెండు ఏళ్లుగా అజ్ఞాతంలోనే ఉండి ఛత్తీస్గడ్‌లో జరిగిన ఎన్ కౌంటర్‌లో కన్నుమూసింది. ఆమె రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలోని కేశంపేట మండలం వేములనర్వ గ్రామానికి చెందిన వన్నాడ విజయలక్ష్మి అలియాస్ భూమిక. గ్రామంలోని వన్నాడ సాయిలు గౌడ్ మొదటి భార్య రాధమ్మకు ముగ్గురు ఆడపిల్లలు. విజయలక్ష్మి మూడో సంతానం. విజయలక్ష్మి పుట్టిన ఏడాదికి పాము కాటుకు గురై రాధమ్మ మృతి చెందింది. విజయలక్ష్మి కేశంపేటలోని ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి వరకు చదివింది. అనంతరం అక్కడే ప్రైవేట్ పాఠశాలలో ఇంటర్మీడియెట్ పూర్తి చేసింది.

డిగ్రీ మహబూబ్ నగర్లోని ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళ కళాశాలలో చదివింది. అనంతరం నిజాం కళాశాలలో ఎల్ఎల్ బి చేస్తున్న సమయంలో ఉద్యమాల పట్ల ఆకర్షితురాలై ఉద్యమబాట పట్టింది. అప్పటి నుంచి కుటుంబ బంధాలను తెంచుకుంది. ఉద్యమంలోకి వెళ్లిన తర్వాత విజయలక్ష్మితో ఎప్పుడూ మాట్లాడలేదని, గ్రామంలోకి రాలేదని కుటుంబ సభ్యులు తెలిపారు. చదువుకుంటున్న సమయంలో గ్రామంలో చిన్నపిల్లలకు ఉచితంగా ట్యూషన్లు చెప్పినట్టు గ్రామస్తులు తెలిపారు.

### షాక్‌లో గ్రామస్తులు..





విజయలక్ష్మి పన్నెండేళ్ల క్రితం గ్రామాన్ని వదిలి తిరిగి రాకుండా అజ్ఞాతంలోకి వెళ్లి పోయింది. ఎక్కడో చత్తీస్గడ్ రాష్ట్రంలో జరిగిన ఆపరేషన్ కగార్‌లో మృత్యుపాలైయిందని తెలిసి గ్రామస్తులు ఆశ్చర్యానికి గురయ్యారు. ఇన్నాళ్లు ఎక్కడ ఉందో ఏం చేస్తుందో తెలియక విజయలక్ష్మి గురించి కుటుంబ సభ్యులు గ్రామస్తులు ఏనాడో మర్చిపోయారు. మళ్లీ ఈనాటికి నక్సల్ బరిలో ఉంటూ ఉద్యమాల కోసమే ఊపిరి పోయిందన్న సమాచారం తెలుసుకుని గ్రామస్తులు షాక్‌కు గురయ్యారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com